


ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:252 బుధవారం 5-11-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల పార్ట్ టైం టీచర్లు ఆందోళన చెందొద్దు



**మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

అమరావతి, నవంబర్ 4 (లక్ష్యం ప్రతినిధి) : డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల పార్ట్ టైం టీచర్లు ఆందోళన చెందవద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ భర్తీ

2లో

## దుబాయ్ లో రెండో రోజు కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన



(అమరావతి, లక్ష్యం ప్రధాన ప్రతినిధి):రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం దుబాయ్ లో పర్యటిస్తున్న మంత్రిఇవాళ ఉదయం అపరెల్ గ్రూప్ ఛైర్మన్ నీలేష్ వేద్ తో భేటీ అయిన మంత్రిఫ్యాషన్,ఫుట్ వేర్ రంగాల్లో 14 దేశాల్లో ప్రసిద్ధి పొందిన అపరెల్ గ్రూప్

2లో

## లండన్ లో మంత్రి కందుల దుర్గేష్ బిజీ షెడ్యూల్

(అమరావతి, లక్ష్యం ప్రధాన ప్రతినిధి):మంగళవారం నుండి ప్రారంభమైన వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం)- 2025 సమావేశంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్‌లండన్ లో భారత పర్యాటక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ ను లండన్ డిప్యూటీ హై కమిషనర్,

2లో

# 'సాస్కి' నిధులను సద్వినియోగం చేసుకోవాలి

- గ్రామీణ ప్రాంతాల రహదారులకు కేంద్రం రూ.౨ వేల కోట్ల నిధులు
- సాస్కి నిధులతో నిర్మించే రోడ్లలో నాణ్యతా ప్రమాణాలు తగ్గకూడదు
- నాణ్యతా ప్రమాణాల విషయంలో బాధ్యత అధికార యంత్రాంగానిదే..
- నిర్మాణ దశ నుంచి పూర్తయ్యే వరకూ క్వాలిటీ చెక్ చేస్తాం
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకంలో మరో ముందడుగు
- ప్రజలకు ఆ నిధుల ఫలాలు అందించాలి - పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులకు డిప్యూటీ సీఎం ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం



2లో

**అమరావతి, నవంబర్ 4 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** రాష్ట్రంలోని గ్రామాల్లో రహదారుల స్థితిగతులను మార్చి నూతన రోడ్లు నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 'సాస్కి' పథకం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ కు రూ. 2 వేల కోట్లు నిధులు సమకూర్చింది. ఈ నిధులను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు పటిష్టమైన రహదారులు అందించే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బ తిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించే కార్యక్రమం చేపడుతున్నామని, ఇందులో బాగా దెబ్బ తిన్న రోడ్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సహకారం మూలంగా రాష్ట్రానికి సాస్కి నిధులు సమకూరాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వీటిని సద్వియోగం చేసుకుందామన్నారు. సాస్కి నిధుల వినియోగించే ప్రణాళికపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### రహదారుల నాణ్యతలో రాజీపడం : పవన్ కళ్యాణ్

"కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. ప్రత్యేక శ్రద్ధతో మన గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అభివృద్ధికి తీసుకువచ్చిన నిధులు ఇవి. వీటి ఫలాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులుపైనా, అధికార యంత్రాంగంపైనా ఉంది. ప్రతి నియోజకవర్గంలో రోడ్లు మెరుగుపడే విధంగా నిధులు సమకూరుస్తున్నాము. ఎక్కడా నాణ్యత విషయంలో రాజీపడవద్దు. రహదారుల నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా, ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో పరిశీలించాల్సిన బాధ్యత అధికారులదే. నిర్మాణం కాంట్రాక్టు పొందినవారికీ ముందుగానే నాణ్యతా ప్రమాణాల గురించి తెలియచేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ 70వ రోజు ప్రజాదర్బార్

- మంత్రి లోకేష్ ను కలిసేందుకు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు
- ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వినతులు స్వీకరించిన మంత్రి
- నాలుగు గంటల పాటు దాదాపు 4వేల మందికి పైగా కలిసి సమస్యలు తెలుసుకున్న మంత్రి
- ప్రతిఒక్కరికి అండగా ఉంటామని భరోసా



2లో



**మంగళగిరి నవంబర్ 04 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)** టీడీపీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 70వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలు, కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్.. వారి నుంచి వినతులు స్వీకరించారు. నాలుగు గంటల పాటు దాదాపు 4 వేలమందికి పైగా కలిసి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రతి విజ్ఞప్తిని పరిశీలించి సిబ్బందికి అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వంలో అందరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు**

వైసీపీ పాలనలో అక్రమ కేసులతో పాటు ఆస్తులు లాగేసుకున్నారు

- టీడీపీ కార్యకర్తనైన తనపై వైసీపీ పాలనలో అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు ఆ పార్టీ నేతల ప్రోద్బలంతో తన భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం బుడ్డేపుపేట గ్రామానికి చెందిన దనపాన హరికృష్ణ మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. విచారించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
- తనకు వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూమిని తప్పుడు పత్రాలతో కబ్జా చేసేందుకు వైసీపీ కార్యకర్త అన్నలదాసు జోసెఫ్ యత్నిస్తున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని గుంటూరు జిల్లా కాకుమాను గ్రామానికి చెందిన మెరిగల రవిబాబు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో అతిథి అధ్యాపకుడిగా పనిచేస్తున్న తనను వైసీపీ హయాం

## గిరిజన వసతి గృహాల్లో రూ.113 కోట్లతో మౌలిక సధుపాయాల కల్పన

**- రాష్ట్ర మహిళా అభివృద్ధి & శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి**



2లో

**అమరావతి, నవంబరు 4 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తొమ్మిది ఐ.టి.డి.ఏ.లోనున్న 757 గిరిజ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం రూ.113 కోట్లను మంజూరు చేసినట్లు రాష్ట్ర మహిళా అభివృద్ధి %ి% శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. ఇందులో రూ.83 కోట్లను గిరిజన ఆశ్రమ పాఠశాలకు మరియు రూ.30 కోట్లను గురుకుల పాఠశాలలకు ఇవ్వడం జరిగిందన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే గిరిజన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకై గత ఏడాది రూ.155 కోట్లను వెచ్చించడం జరిగిందన్నారు.ఈ ఏడాది కూడా మరిన్ని మౌలిక వసతులను కల్పించాలనే లక్ష్యంతో రూ.113 కోట్లను మంజూరు చేయడం

## రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగం మరువలేనిది

**రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనిత**

- తుళ్లూరు పోలీస్ సబ్ డివిజన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన హెూంమంత్రి



2లో

**అమరావతి, నవంబర్ 4 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** తుళ్లూరు పోలీస్ సభ డివిజన్ కొత్త ఆఫీస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. తుళ్లూరు పోలీస్ సబ్ డివిజన్ నూతన కార్యాలయాన్ని హెూంమంత్రి అనిత మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూంమంత్రి మాట్లాడుతూ... 2014లో సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణం ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కార్యాలయం పూర్తి కాకుండా ఉందని తెలిపారు.రాజధాని కొరకు రైతులు ఉచితంగా భూములు త్యాగం చెయ్యడం గొప్ప విషయమన్నారు. అమరావతి రైతుల కష్టం.. ప్రతి ఫలమే ఇవాళ అందరూ చూస్తునారని హెూంమంత్రి అన్నారు. ఈ బిల్డింగ్ పూర్తి చేయడానికి ఎస్పీ వకుల్ జిందల్, డీఎస్పీ మురళీ కృష్ణ చాలా కృషి చేశారని కొనియాడారు. పోలీస్ వ్యవస్థను బాగా బలోపేతం చేసేందుకు డీజీపీ కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసులకు కావాల్సిన అన్ని ఫెసిలిటీస్ కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పోలీసులకు కోటి రూపాయలు వరకు భీమా కల్పిచామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే 6100 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పోలీసు చనిపోతే.. వారి కుటుంబానికి అండగా ఉంటామని.. భీమా ద్వారా కనిష్టంగా రూ.15 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సబ్ డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందని.. త్వరలో అన్నీ ఫుల్ ఫిల్ చేస్తామని హెూంమంత్రి స్పష్టం

## గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ పరిశ్రమలకు ప్రభుత్వం చేయూత



2లో

- సీనరేజి చెల్లింపు విషయంలో సానుకూల నిర్ణయం తీసుకుంటాం
- ప్రభుత్వానికి పరిశ్రమలకు నష్టం లేకుండా చర్యలు
- ప్రభుత్వ యంత్రాంగం, పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు
- ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులకు మంత్రి కొల్లు రవీంద్ర హామీ

**అమరావతి, నవంబర్ 4 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించి, వారికి తగు న్యాయం చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, బి.ఎన్.విజయ్ కుమార్‌తో ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ యూనిట్ల అసోసియేషన్ ప్రతినిధులు సమావేశమయ్యారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రులకు వివరించారు. అన్ని గ్రేడ్‌ల ముడి సరుకుకు కూడా ఒకే విధంగా సీనరేజి చెల్లించడం ఆర్థికంగా ఇబ్బంది కలుగుతోందని, ఆ సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. ప్రభుత్వానికి, కటింగ్ యూనిట్స్ నిర్వాహకులకు ఎలాంటి నష్టం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## లోకోమోటర్ దివ్యాంగులకు ఉచితంగా త్రీ వీలర్ మోటర్ సైకిళ్లు

**-ఈ నెల 25 లోగా దరఖాస్తులు చేసుకోవచ్చు**

**-రాష్ట్ర దివ్యాంగులు.. వృద్ధుల సహాయ సంస్థ ఎండీ బి. రవిప్రకాష్ రెడ్డి**

అమరావతి, నవంబర్ 4 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్రంలో అర్హులైన లోకోమోటర్ దివ్యాంగులకు ఉచితంగా రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల మంజూరు పథకానికి అర్హులై అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర దివ్యాంగులు మరియు వృద్ధుల సహాయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి. రవిప్రకాష్ రెడ్డి మంగళవారం తెలిపారు.అనుకూల వాహనం నడపడానికి అవసరమైన డ్రైవింగ్ లైసెన్స్ ఉండి, రెగ్యులర్ డిగ్రీ, ఆ పై ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులు, పదో తరగతి ఉత్తీర్ణులై స్వయం ఉపాధితో జీవిస్తూ రాష్ట్రానికి చెందినవారై ఉండాలన్నారు. ఈ నెల 25 వ తేదీ నాటికి 18 నుండి 45 ఏళ్ల లోపు ఉండి 70 శాతం లోకోమోటర్ వికలాంగత కలిగి ఉన్నవారు, వార్షిక కుటుంబ ఆదాయం రూ. 3 లక్షల కంటే ఎక్కువ ఉండరాదని, దీనికి దరఖాస్తు చేసుకొనేందుకు అర్హులు అని పేర్కొన్నారు. అర్హులైన వారు, పూర్తి వివరాలకు www.apdascac.ap.gov.in అనే వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా 25 నవంబరు 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని మేనేజింగ్ డైరెక్టర్ బి. రవి ప్రకాష్ రెడ్డి తెలియజేశారు.

## రాష్ట్రంలో కొత్తగా 8 నవజాత శిశు సంరక్షణ కేంద్రాలు



### మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

అమరావతి, నవంబర్ 4 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అప్పుడే పుట్టిన బిడ్డల కోసం అదనంగా మరో 8 ప్రత్యేక నవజాత శిశువుల సంరక్షణ కేంద్రాలు నెలకొల్పనున్నట్లు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వీటి ద్వారా అదనంగా 80 పడకలు (వార్మర్స్) అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు.

ఒక్కో ఎస్ఎన్‌సియు ఏర్పాటుకు రూ.60 లక్షలు అవసరం కాగా, 8 ఎస్ఎన్‌సియులకు గాను మొత్తం రూ.4.80 కోట్లు ఖర్చవుతుందన్నారు. అలాగే ఒక్కో ఎస్ఎన్‌సియుకు నెలకు రూ. 8.91 లక్షలు చొప్పున 8 ఎస్ఎన్‌సియుల నిర్వహణకు దాదాపు రూ.1.07 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు.

**పిపిపి విధానంలో 8 ఎస్ఎన్‌సియులు**

పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంలో ఈ 8 ఎస్ఎన్‌సియులు నడుస్తాయి. కోనసీమ జిల్లా అమలాపురం ఏరియా ఆసుపత్రి, చిత్తూరు జిల్లాలోని కుప్పం ఏరియా ఆసుపత్రి,

2లో

## కుల, చేతివృత్తిదారులకు శాశ్వత ఉపాధి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడి
- ఆదరణ 3.0తో ఆధునిక పరికరాలు అందజేత
- ఛైర్మన్లు, డైరెక్టర్ల గౌరవాన్ని పెంపొందిస్తాం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి : మంత్రి సవిత
- రెండో రోజు ఏడు కార్పొరేషన్ పాలక మండళ్లతో మంత్రి సవిత భేటీ



**విజయవాడ, నవంబర్ 4 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో కుల, చేతివృత్తిదారులు నిలదొక్కుకునేలా ఆధునిక పరికరాలు అందజేసి, వారికి శాశ్వత ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. కార్పొరేషన్ ఛైర్మన్లకు నిధులు, విధులతో పాటు వారి గౌరవాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బీసీ కులాల కార్పొరేషన్ ఛైర్మన్లతో ఆత్మీయ సమావేశాల సందర్భంగా విజయవాడలోని గొల్లపూడి

2లో

# లండన్ లో మంత్రి కందుల దుర్గేష్ బిజీ షెడ్యూల్

(మొదటిపేజీ తరువాయి )

దేశంలోని వివిధ రాష్ట్రాల పర్యాటక మంత్రులతో కలిసి ప్రారంభించిన మంత్రి దుర్గేష్రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా కూచిపూడి నృత్యంతో ఏపీ పర్యాటక స్టాల్ ను అక్కడి ప్రతినిధుల సహకారంతో ప్రారంభంనేడు ఇంటర్నేషనల్ టూర్ ఆపరేటర్లు, ఇంటర్నేషనల్ హోటల్స్ ప్రతినిధులు, మైస్ ఇన్వెస్టర్లు, ఇంటర్నేషనల్ ట్రావెల్ మాగజైన్స్, ఇంటర్నేషనల్ మీడియా బ్లాగర్స్ తదితర 20 మంది ప్రతినిధులతో విడివిడిగా చర్చలు జరిపిన మంత్రి దుర్గేష్అంతర్జాతీయ ప్రతినిధులతో రాష్ట్రంలో పర్యాటక పెట్టుబడుల అవకాశాలపై, టూరిజం ప్యాకేజీలపై ఆసక్తి గల సంస్థ ల ప్రతినిధులకు వివరిస్తున్న మంత్రి దుర్గేష్ఏపీ పర్యాటకానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

## దుబాయ్ లో రెండో రోజు కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన

(మొదటిపేజీ తరువాయి )

ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా అపరెల్ గ్రూప్ ప్రతినిధులను ఆహ్వానించిన మంత్రి నారాయణ ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ చైర్మన్ రమేష్ రామకృష్ణన్ తో భేటీ అయిన మంత్రి నారాయణ షిప్పింగ్,లాజిస్టిక్స్ రంగంలో దుబాయ్ కేంద్రంగా అనేక దేశాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ రాష్ట్రంలో లాజిస్టిక్స్ రంగం అభివృద్ధికి సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలను వివరించిన మంత్రిఏపీని లాజిస్టిక్ హబ్ గా మార్చేందుకు చర్యలు చేపట్టామని వెల్లడిఈ నెల 14,15 తేదీల్లో విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని ఆయా కంపెనీలకు ఆహ్వానం పలికిన మంత్రి నారాయణద

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ 70వ రోజు ప్రజాదర్బార్




(మొదటిపేజీ తరువాయి )

లో విధుల నుంచి తొలగించారని, తిరిగి తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన ఉలిద్ర రవి మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలోని పారామెడికల్ విభాగంలో ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ మేల్ పోస్టుల భర్తీకి తగిన చర్యలు తీసుకోవాలని అన్ ఎంప్లాయిస్ పారా మెడికల్ హెల్త్ అసిస్టెంట్(మేల్)అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. టీడీపీ పాలనలో ఎంపీహెచ్ ఏ మేల్ పోస్టులను భర్తీ చేశారు. గత కొన్నేళ్లుగా హెల్త్ అసిస్టెంట్ మేల్ పోస్టులకు సంబంధించి ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

– శ్రీశైలం ఐటీడీఏ(పీటీజీ) చెంచు ప్రాజెక్ట్ కార్యాలయం పరిధిలోని ప్రకాశం జిల్లా అటవీ ప్రాంతంలోని గిరిజన చెంచు, ఆదివాసి గూడెంల్లో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నూతన పాఠశాలల మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని నల్లమల గిరిజన చెంచు(పీటీజీ) సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

– ఏపీ జెన్ కో, ట్రాన్స్ కో, డిస్కమ్స్ లో పనిచేస్తున్న సుమారు 23,500 మంది కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. వేతన సవరణ చేయడంతో పాటు ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

– రోడ్డు ప్రమాదంలో గాయపడి తీవ్ర అనారోగ్యం పాలైన తనకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్యసాయం అందించి ఆదుకోవాలని చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం కన్నికాపురం గ్రామానికి చెందిన కె.ప్రకాశ్ బాబు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

– చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో సైన్స్, ఆర్ట్స్, ఒకేషనల్ కోర్సులతో కూడిన ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతానికి చెందిన బి.ఎమ్ కిషోర్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదివేందుకు విద్యార్థులు సుదూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

– ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లిలో విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన గరిమెళ్ల అనిల్ కుమార్ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. విజయవాడ–విసన్నపేట ఆర్ అండ్ బీ రోడ్డును ఆక్రమించి ఆక్రమణదారులు భారీ కట్టడాలు నిర్మిస్తున్నారని, అక్రమ నిర్మాణాలు తొలగించాలని అధికారులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.ి.

## గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ పరిశ్రమలకు ప్రభుత్వం చేయూత

(మొదటిపేజీ తరువాయి )



సమ్మె కారణంగా ఫ్యాక్టరీలపై ఆధారపడిన కార్మికులు అవస్థలు పడతారని, తక్షణమే సమ్మె విరమించి పనులు ప్రారంభించాలని గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ యూనిట్ యజమానులకు సూచించారు. ఫ్యాక్టరీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం లక్ష్యంగా మైనింగ్ జేడీ, జిల్లా డీఎంజీవో, సీనరేజి వసూలు సంస్థ ప్రతినిధి, ప్రతి అసోసియేషన్ నుండి ఇద్దరు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులతో చర్చించి వారం రోజుల్లో నివేదిక అందించాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు.

## రాష్ట్రంలో కొత్తగా 8 నవజాత శిశు సంరక్షణ కేంద్రాలు

(మొదటిపేజీ తరువాయి )

జిల్లా గుంతకల్ ఏరియా ఆసుపత్రి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు సీహెచ్సీల్లో ఈనెలాఖరులోగా సేవలు అందుబాటులోకి వస్తాయి. ఏలూరు జిల్లా నూజివీడు ఏరియా ఆసుపత్రి, నెల్లూరు జిల్లా కావలి ఏరియా ఆసుపత్రి, సత్యసాయి జిల్లా కదిరి ఏరియా ఆసుపత్రి, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రులలో కొత్త ఎస్ఎన్సియులు నవంబరులో అందుబాటులోకొస్తాయి. రాష్ట్రంలోని టీచింగ్, జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఇప్పటికే 62 ఎస్ఎన్సియులు పనిచేస్తున్నాయని, వీటిలో 28 ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతమున్న 10 వార్మర్లు గల 11 ఎస్ఎన్సియులు, 5 వార్మర్లు గల 23 ఎస్ఎన్సియులలో అత్యవసర వైద్యాన్ని అవసరమైన శిశువులకు అందిస్తున్నారు. ఈ కేంద్రాల ద్వారా నవజాత శిశువులకు అధునాతన వైద్యం అందుతోంది.

### కూటమి ప్రభుత్వ హయాంలో ఇప్పటికే 4 ఎస్ఎన్సియులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ఇప్పటికే అనకాపల్లి, ప్రత్తిపాడు, హిందూపురం, నంద్యాలలో నవజాత శిశు సంరక్షణ కేంద్రాల్ని వైద్యారోగ్య శాఖ నెలకొల్పింది. అలాగే సత్తెనపల్లిలోని న్యూ బోర్న్ స్టెబిలైజేషన్ యూనిట్ ను ఎస్ఎన్సియుగా అప్గ్రేడ్ చేశారు. వీటితో పాటు అదనంగా మరో 8 ఎస్ఎన్సియులు ఏర్పాటుకానున్నాయి.

### శిశువులకు ఉత్తమ సేవలు

పుట్టినప్పట్నించి 28 రోజుల వరకు ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రాల్లో సేవలందిస్తారు. తక్కువ బరువుతో పుట్టిన శిశువులు, పచ్చకామెర్లు(నియోనేటల్ జాండిస్) వచ్చిన శిశువులు, హైపో థెర్మియా, ఎఆర్డియస్ (శ్వాశ కోస సంబంధిత సమస్యలు), సెప్సిస్ వంటి సమస్యలు గల నవజాత శిశువులకు ఇక్కడ చికిత్స అందిస్తారు.

# కుల, చేతివృత్తిదారులకు శాశ్వత ఉపాధి

(మొదటిపేజీ తరువాయి )

మంగళవారం ఏడు కార్పొరేషన్ చైర్మన్లతోనూ, డైరెక్టర్లతోనూ మంత్రి సవిత భేటీ అయ్యారు. ఆదరణ 3.0 పథకం అమలులో భాగంగా తమ కుల వృత్తులకు ఏవిధమైన పరికరాలు కావాలో..? ఆయా కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, టీడీపీతోనే బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించిందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబునాయుడు బీసీల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీసీ బిడ్డలకు ఆరోగ్యభద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీసీ హాస్టల్ విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సాహించేలా స్పోర్ట్స్ కిట్లతో పాటు ట్రాక్ సూట్ లు కూడా అందజేయనున్నామన్నారు. బీసీ నిరుద్యోగ యువతకు డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోచింగ్ లను ఉచితంగా అందజేసి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నత స్థానాల్లో నిలపేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో ఆదరణ, ఆదరణ 2.0 అమలు చేసిన సీఎం చంద్రబాబునాయుడు ఇప్పుడు రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవిత వెల్లడించారు.

### ఆధునిక పరికరాలతో శాశ్వత ఉపాధి

బీసీ కులాల్లో ఉన్న చేతివృత్తిదారులకు శాశ్వత ఉపాధి కల్పించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుత అభిరుచులకు అనుగుణంగా చేతి, కులవృత్తులకు మేలు కలిగేలా ఆధునిక పరికరాలు అందజేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ఏయే వృత్తులకు ఏయే పరికరాలు కావాలో...? వివరాలు అందజేయాలని చైర్మన్లను, డైరెక్టర్లను కోరారు. ఇప్పటికే క్షేత్రస్థాయి నుంచి యూనిట్ల ఏర్పాటుల్లో ఆధునిక పరికరాల అందజేసే అంశంపై వివరాలు సేకరించామన్నారు. ఏ వృత్తిదారుడు ఎటువంటి పరికరాలు ఆశిస్తున్నారనే విషయమై సర్వే రూపంలో నివేదిక రూపొందించామన్నారు. చైర్మన్లు, డైరెక్టర్ల నుంచి అభిప్రాయాలు సేకరించి, సీఎం చంద్రబాబుకు నివేదించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

### మీ గౌరవాన్ని పెంపొందిస్తాం

ఆయా కులాల కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంతో పాటు చైర్మన్లు, డైరెక్టర్లకు వారి గౌరవాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కార్పొరేషన్ల పాలక మండళ్లను ఉత్సవ విగ్రహాల మాదిరిగా కాకుండా వారికి బాధ్యతలు కూడా అప్పజెబుతామన్నారు. 16 నెలల కాలంలో కూటమి



ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత చైర్మన్లపైనా, డైరెక్టర్లపైనా ఉందన్నారు. అనంతరం ఆయా కార్పొరేషన్ల వారీగా మంత్రి ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఆయా కులాల కార్పొరేషన్ చైర్మన్లు రెడ్డి అనంతకుమారి, రుద్రకోటి సదాశివం, చిలకలపూడి పాపారావు, మల్లెల ఈశ్వరరావు, పీవీజీ కుమార్, పాలవలస యశస్వి, నర్సింహయాదవ్, ఆయా కార్పొరేషన్ డైరెక్టర్లు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, బీసీ సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.

# రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగం మరువలేనిది

(మొదటిపేజీ తరువాయి )

చేశారు.కల్పిత వీడియోల ద్వారా చాలా మంది ఇబ్బంది పెడుతున్నారని.. అలాంటి వాటిని ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఉత్తర్ప్రదేశ్లో ఓ లారీపై రాళ్లు వేసిన వీడియోను.. ఆంధ్రప్రదేశ్లో జరిగినట్లు వైసీపీ ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. టెక్నాలాజీ ఉపయోగించి.. తప్పుడు వార్తలు స్ప్రెడ్ కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.





# గిరిజన వసతి గృహాల్లో రూ.113 కోట్లతో మౌలిక సధుపాయాల కల్పన

(మొదటిపేజీ తరువాయి )

జరిగిందన్నారు. రాష్ట్రంలో 757 గిరిజ పాఠశాలలు ఉన్నాయని, వీటిలో 199 గురుకులాలు, 558 ఆశ్రమ పాఠశాలలు ఉన్నట్లు ఆమె తెలిపారు. వీటన్నింటిలో ఆర్.ఓ. ప్లాంట్లు, వాష్ రూమ్లులు మరియు ఇతర సదుపాయాలను కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. వీటన్నింటినీ టాయిలెట్లు నిర్మాణానికి ఇప్పటికే 2,012 టాయిలెట్లను స్వచ్ఛాంధ్రా కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయడం జరిగిందని, వీటి నిర్మాణ పనులు ప్రగతిలో నున్నట్లు ఆమె తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించినట్లుగా విద్యార్థులు వారి తల్లిదండ్రులతో మాట్లాడుకునే వీలుగా అన్ని వసతి గృహాల్లో ప్రిపెయిడ్ ఫోన్లు, కాయిన్ ఫోన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. డిఎస్సీ ద్వారా 16 వేల పోస్టులకు పైబడి ప్రభుత్వం భర్తీ చేయడం వల్ల అన్ని గిరిజన పాఠశాలల్లో ఉపాద్యాయలు నిండుగా ఉన్నారని, ఇప్పటికే ఉన్న 1100 మంది కాంట్రాక్టు ఉపాద్యాయులు ఎవరినీ తొలగించ కుండా వారి సేవలను కూడా వినియోగించుకోవడం జరుగుచున్నదని ఆమె తెలిపారు. 150 మంది మెరిటోరియస్ విద్యార్థులను గుర్తించి వారికి ఐఐటి, ఎన్.ఐ.టి., నీట్ పోటీ పరీక్షల కోచింగ్ ను పార్వతీపురం, సీతంపేట లలో అందజేయడం జరుగుచున్నదని, మరో కేంద్రాన్ని త్వరలోనే విశాఖపట్నంలో ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 వేల మినీ అంగన్ వాడీలను మెయిన్ అంగన్ వాడీలుగా మార్చి ప్రతి కేంద్రానికి ఒక టీచర్ ను, ఆయాను నియమించడం జరిగిందన్నారు. సాక్షం అంగన్ వాడీలలో దృశ్య శ్రవణ విదానం ద్వారా విద్యాబోధన చెసేందుకు అవసరమైన టీవీ, పర్నిచర్ ను కొనుగోలు చేసే నిమిత్తం ఒక్కొక్క సాక్షం అంగన్ వాడీకి రూ.1.00 లక్షల చొప్పున మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఎటు వంటి ట్రైకార్ రుణాలను మంజూరు చేయడం జరుగలేదని, అయితే గిరిజనుల జీవనోపాధిని మెరుగు పర్చేందుకు తమ ప్రభుత్వం రూ.24 కోట్లతో గోకులాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదే విదంగా ట్రైకార్ రుణాలను కూడా అందజేయాలనే లక్ష్యంతో రూ.20 కోట్లను కేటాయించడం జరిగిందని ఆమె తెలిపారు. ఉపాధిహామీ పథకం క్రింద 150 రోజుల పాటు పనిదినాలను గిరిజనులకు కల్పించడం జరుగుచున్నదన్నారు. శ్రీశైలం అటవీ ప్రాంతంలో 42 గ్రామాలకు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించే ప్రాజక్టును చేపట్టడం జరిగిందన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న చెంచులు, యానాదులకు ఆధార్ కార్డులు,రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుచున్నదని, తద్వారా వారికి గృహాలు, త్రాగునీటి సౌకర్యం, అంగన్ వాడీ కేంద్రాల ఏర్పాటు చేసే చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. పోడు వ్యవసాయం చేసుకునే గిరిజనులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్. క్రింద భూపట్టాలను త్వరలో అందజేసే చర్యలను చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. సికిల్సెల్ ఎనిమియాతో బాదపడే గిరిజన మహిళలకు ఐరన్, క్యాల్షియమ్ ఔషధాలను అందజేయడం జరుగుచున్నదని, వీరికి ప్రత్యేక చికిత్స అందజేసేందుకు విశాఖపట్నం కె.జి.హెచ్.లో ఒక ప్రత్యేక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

# 'సాస్కి' నిధులను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి )

ఆ ప్రమాణాలకు తగ్గట్లు నిర్మిస్తున్నదీ లేనిదీ తనిఖీ చేయడం అవసరం. నిర్మాణం మొదలయ్యాక పలు దశల్లో క్వాలిటీ చెక్ చేయాలి. నేను, నిపుణులు క్షేత్ర స్థాయికి వెళ్ళి నాణ్యతా ప్రమాణాలు పాటించారో లేదు తనిఖీ చేస్తాము. ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఏ మాత్రం అవకతవకలు జరిగినా ఉపేక్షించవద్దు.

### ప్రతి గ్రామానికీ మంచి రహదారులు ఉండాలి

ప్రజలకు పటిష్టమైన రోడ్లు అందించడం అవసరం. మౌలిక వసతుల కల్పనలో రహదారులు కీలకమైనవి. సాస్కి ద్వారా వస్తున్న రూ.2వేల కోట్లతో ప్రాధాన్యత క్రమంలో రోడ్లు నిర్మించుకొనే అవకాశం వచ్చింది. ప్రత్యేకమైన ప్రాంతాల్లో, సందర్భాల్లో ఈ నిధుల నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయవచ్చు. పుట్టపర్తిలో శ్రీ సత్య సాయిబాబా గారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా అక్కడ మౌలిక వసతులు కల్పనలో భాగంగా పంచాయతీ రోడ్లు పటిష్టపరచాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు వివరించారు. ఇందుకోసం రూ.35 కోట్లను ఈ నిధుల నుంచి వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇలాంటి కీలకమైన అభివృద్ధి పనులకు సాస్కి నిధులు ఎంతగానో తోడ్పడతాయి. రోడ్ల నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం పూర్తి అలక్ష్యంతో వ్యవహరించింది. వివిధ మార్గాల్లో రాష్ట్ర అభివృద్ధికి ఽంద్రం నుంచి నిధులు వచ్చే వెసులుబాటు ఉన్నప్పటికీ, దానిని విస్మరించింది. కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో ఎప్పటికప్పుడు రాష్ట్రంలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాము. నిధులు పొందటంలో, వాటిని వినియోగించే ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు తగిన సూచనలు అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలని కృత నిశ్చయంతో ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల పార్ట్ టైం టీచర్లు ఆందోళన చెందొద్దు

(మొదటిపేజీ తరువాయి )

చేసి రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించడంతో తమ ఉద్యోగాలకు భద్రత లేదని పలువురు పార్ట్ టైం టీచర్లు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో మంత్రి డా.స్వామి స్పందించారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ.....డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల పార్ట్ టైం టీచర్లు ఎవరు ఆందోళన చెందవద్దు, అందరినీ సర్దుబాటు చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోండి!

## - పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజను కోరిన సామాజికవేత్త మాదాసు భాను ప్రసాద్..

**చిలకలూరిపేట నవంబర్ 4 లక్ష్యం న్యూస్**

ప్రపంచవ్యాప్తంగా జరిగే రోడ్డు ప్రమాదాలలో భారతదేశంలో 10 శాతం పైగా జరుగుతున్నాయని, దేశంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజను వారి స్వగృహంలో కలిసి సామాజికవేత్త మాదాసు భాను ప్రసాద్ కోరారు.చేవెళ్లలో కంకర టిప్పర్, ఆర్టీసీ బస్సును ప్రమాదం కారణంగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది దుర్మరణం పాలవటం విచారకరమని అన్నారు. గత మాసంలో కర్నూల్లో బస్సు దహనం దుర్ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయారని, మొదటి జరిగిన ప్రమాదాన్ని



గుర్తించలేకపోవడం వలన మరో ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయారని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కమిటీలో ప్రమాదాల నియంత్రణ కోసం పోరాటం చేసే వారిని భాగస్వాములు చేయాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కఠినంగా నియంత్రించాలని, మితిమీరిన వేగంతో రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్న టిప్పర్ల పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నా, త్రిబుల్ రైడింగును నియంత్రించ లేకపోతున్నారని అన్నారు. డ్రైవర్లకు తగిన విశ్రాంతి, పనివేళల్లో నియంత్రణ, పరిశీలన లేకపోవడం ఈ ప్రమాదాలకు కారణమని కనుక ఇప్పటికైనా ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కృష్ణ తేజను కోరారు.

# ఆసియా మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన గుంటూరు క్రీడాకారిణి లామ్ నవమి: అంతర్జాతీయ పోటీలకు నాలుగుసార్లు



**గుంటూరునవంబర్ 4 లక్ష్యం ప్రతినిధి**

చెన్నైలో ఈనెల ఐదు నుండి 9 వరకు జరిగే ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు గుంటూరు క్రీడాకారిణి అయిన నవమి ఎన్నిక అవ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే గళ్ళ మాధవి అన్నారు. శ్రీనివాసరావు తోటలోని తన కార్యాలయంలో, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావిపాటి సాయి కృష్ణ, అంగన్వాడి డ్వాక్రా మహిళా మండలి రాష్ట్ర అధ్యక్షురాలుచంపేటి రాణి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు పద్మలతతో కలిసి నవమిని అభినందించారు. సత్కరించారు. ప్రతిష్టాత్మకమైన చెన్నైలో జరిగే ఆసియా ఛాంపియన్షిప్ పోటీలకు ఆమె ఎన్నికవ్వడం హర్షదాయక మన్నారు పలుసార్లు అంతర్జాతీయ పోటీల్లో ఎంపికైనా, ఆ.ర్థిక కష్టాలతో మానుకోవడం చాలా బాధాకరమన్నారు .భవిష్యత్తులోఇటువంటి కష్టాలు పునరావృతం కాకుండా, ఆమెకు ప్రభుత్వ పరంగా గాని, తన పరంగా గాని చేయూ తనందిస్తామని మాధవి భరోసా ఇచ్చారు. అలాగే రావిపాటి సాయి కృష్ణ మాట్లాడారు. ఆసియా మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన నవమి అభినందనీయు రాలు అన్నారు .జావలినత్రో ,లాంగ్ జంప్ ,త్రిపుల్ జంపపోటీల్లో అగ్రస్థానంలో నిలిచి ,దేశానికి, రాష్ట్రానికి, ముఖ్యంగా గుంటూరుకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కాంక్షించారు. ఈ సందర్భంగా తనకు అన్ని విధాల అండగా ఉంటామని అభయమిచ్చిన ఎమ్మెల్యే మాధవికి, రావిపాటి సాయి కృష్ణకు నవమి కృతజ్ఞతలు తెలిపారు .అనంతరం మీడియాతో మాట్లాడారు.5వ తరగతి నుండి స్పోర్ట్స్ పై మక్కువతో, కబాడీ, రన్నింగ్, లాంగ్ జంపు, ఐ జంపు, త్రిబుల్ జంప్, హడిల్స్, జావి లింగ్ త్రో పలు క్రీడల్లో పాల్గొని ఇప్పటివరకు సుమారుగా 68 మెడల్స్, 11 మెమొంటోస్ గెలుపొందానని తెలిపారు.నవంబర్ 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ క్రీడల్లో 22 దేశాలు నుండి 3312 క్రీడాకారులు వివిధ రకాల పోటీల్లో పాల్గొంటున్నారని చెప్పారు.భారతదేశం తరుపున 2648 ఈ క్రీడలో పాల్గొంటున్నారని, వారిలో ఆంధ్రప్రదేశ్



రాష్ట్రము గుంటూరు జిల్లా నుండి లాంగ్ జంప్, త్రిబుల్ జంప్ మరియు జావిలిన్ త్రో క్రీడల్లో పాల్గొంటున్నానని తెలియజేశారు.గతంలో పలుమార్లు ఇంటర్నేషనల్ కి నాలుగు సార్లు సెలెక్ట్ అయ్యి ఆర్థిక ఇబ్బందుల వలన క్రీడల్లో పాల్గొనలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నుండి ఆర్థికంగా సహాయం అందిస్తే ఎక్కువ క్రీడల్లో పాల్గొని మరిన్ని మెడల్స్ సాధించి దేశానికి రాష్ట్రానికి గుంటూరు జిల్లా కి మంచి పేరు తెస్తానని అన్నారు.మహిళా అయిన నాకు ఇన్ని మెడల్స్, మెమొంటోస్ రావడానికి మా కుటుంబ సభ్యులు ఇచ్చిన సపోర్టే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# బిజెపి ఆధ్వర్యంలో మండల ప్రవాస్ యోజన కార్యక్రమం

## - ముఖ్యఅతిథిగా కామినేనిహనుమంతరావు

**చిలకలూరిపేట నవంబర్ 4 లక్ష్యం న్యూస్**

రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆదేశాలు మేరకు పల్నాడు జిల్లాబిజెపి అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ సూచనలు తో పట్టణం లో ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించరు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథి గా పల్నాడు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కామినేని హనుమంతరావు విచ్చేయగా పట్టణ బిజెపి అధ్యక్షులు కోట పవన్ కుమార్ గాంధీ ఆధ్వర్యంలో మండల ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. బూత్ కమిటీలు వేయ్యటం, పట్టణములో అన్ని సెంటర్లలో జెండా ఆవిష్కరణ,జెండా ఆవిష్కరణకు భూమి సేకరించడం, పార్టీలోకి కొత్తవారిని కూడా ఆహ్వానించడం జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్నపల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కామినేని హనుమంతరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డు ప్రతి బూతులో కమిటీల ఏర్పాటు, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఇంటింటా స్వదేశీ, ప్రతి ఇంటా స్వదేశీ అనే నినాదంతో ప్రతి గడపకు స్వదేశీవస్తువులను కొనండి అని బిజెపి నాయకులు తో కలిసి పట్టణం లో స్టిక్కర్లు అంటించారు. ప్రతి ఇంటిలో స్వదేశీ వస్తువుల ను కొనుక్కుంటే మన దేశానికి వచ్చే లాభం మీద అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోటా పవన్ కుమార్ గాంధీ, ప్రధాన కార్యదర్శి సింగిరేసు పోలయ్య, సహాయ ప్రధాన కార్యదర్శి కుప్పం కళ్యాణ్ దుర్గరావు, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, జిల్లా సెక్రటరీ గట్ట హేమకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు, మాజీ ప్రధాన



కార్యదర్శి బండారు నాగరాజు, బీజేవైఎం అధ్యక్షులు పులిగుజ్జు మహేష్, పసుమర్రు నాయకులు పుల్లారావు, గుమ్మ బాలకృష్ణ, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ సుభాని పట్టణ మాజీ ఉపాధ్యక్షులు దడబడ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మొంథా తుపానులో మున్సిపల్ కమిషనర్ పీ.శ్రీ హరిబాబు పనితీరును ప్రశంసించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా




**చిలకలూరిపేట నవంబర్ 4 లక్ష్యం న్యూస్**

మొంథా తుపానులో పట్టణ ప్రజలకు అండగా నిలిచిన చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు పనితీరును జిల్లా అధికారులు అభినందించారు. మొంథా తుఫాను సమయంలో అత్యుత్తమ సేవలు అందించిన అధికారులను, సిబ్బందిని సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఘనంగా సత్కరించారు.తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడం,వార్డులు మరియు కాలనీల్లో మునిసిపల్ సిబ్బందిని వేగంగా పనిచేసేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టడం, అవసరమైన సాయం %-% త్రాగునీరు, విద్యుత్, వైద్య సహాయం తదితరాలను సమయానికి అందించడంలో కమిషనర్ చూపిన కృషిని కలెక్టర్ ప్రశంసించారు.తుఫాన్ తర్వాత పట్టణంలో నీటి నిల్వలు తొలగించడం, మలినాల నివారణ, రోడ్ల పరిశుభ్రత,చెత్త మోటర్ల ద్వారా డ్రైనేజ్ వ్యవస్థను సాధారణ స్థితికి తేవడం వంటి చర్యలను శ్రీహరిబాబు వ్యక్తిగతంగా పర్యవేక్షించినట్లు అధికారులు తెలిపారు.ఈ చొరవ వలన చిలకలూరిపేట నగరంలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా నివారించగలిగామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్లా పి. శ్రీహరి బాబుకు ప్రశంసాపత్రం అందజేసి, భవిష్యత్తులో కూడా పట్టణ అభివృద్ధికి మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెయింట్ కలెక్టర్ జిల్లా ఎస్పీ తదితర అధికారులు పాల్గొన్నారు

# ప్రభుత్వ రంగ సంస్థలు జవాబుదారీతనంతో పనిచేయాలి

**గుంటూరు, నవంబరు 4లక్ష్యం ప్రతినిధి :**

ప్రభుత్వ రంగ సంస్థలు పారదర్శకంగా, జవాబుదారీతనంతో పనిచేయాలని రాష్ట్ర శాసన సభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గుంటూరు జిల్లాలో రాష్ట్ర శాసన సభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ, కూన రవికుమార్ అధ్యరియనమంగళవారం పర్యటించింది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్, రాష్ట్ర వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్, ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్, ఏపీ ఎయిర్పోర్ట్స్ అభివృద్ధి కార్పొరేషన్ కార్యకలాపాలపై కమిటీ సమీక్షించింది. కమిటీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి నిధులు పొందుతున్న ప్రతి సంస్థ విధిగా గణాంకాలు, ఆడిట్, విత్తం వివరాలు పక్కాగా ఉండాలన్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలోగా తనిఖీలు పూర్తి కావాలని స్పష్టం చేశారు. శాసన సభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ప్రభుత్వ రంగ సంస్థల పని సామర్థ్యం, జవాబుదారీతనాన్ని పరిశీలిస్తుందని చెప్పారు. సంస్థలు మంచి పనితీరుతోపనిచేయడం వలన ఆదాయం పెరుగుటకు అవకాశం ఉందని తెలిపారు. ప్రతి సంస్థ వార్షిక కార్యకలాపాలు, వార్షిక ఆదాయం, వ్యయంపై విధిగా నివేదికలు సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సంస్థ కార్యకలాపాలను క్షుణ్ణంగా విచారణ చేశారు. ఆడిట్ అభ్యంతరాలను సైతం సంస్థలు సమర్పించాలని ఆయన చెప్పారు. సంస్థలు నిర్దేశిత కాలంలో సమర్పించక పోవడానికి అంతర్యాలను ఆరా తీసారు. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ 182 సంస్థల కార్యకలాపాలను విచారణ చేయనుందని, ఇప్పటి వరకు 30 సంస్థలను పరిశీలించామని తెలిపారు. ఎపి అటవీ అభివృద్ధి సంస్థ గత 8 సంవత్సరాలుగా





గణాంకాలు నిబంధనల మేరకు సమర్పించక పోవడం పట్ల ప్రశ్నించారు. రాష్ట్ర వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకు వార్షిక నివేదికలు సమర్పించక పోవడం పట్ల ప్రశ్నించారు.ఆడిట్ అభ్యంతరాలను సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఆడిట్ అభ్యంతరాలకు బాధ్యులైన ఉద్యోగులపై చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. రాష్ట్రంలో అటవీ అభివృద్ధి సంస్థను మరింత బలోపేతం చేసేలా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలన్నారు. అటవీ శాఖ ఎకో టూరిజం ప్రాజెక్టులను పిపిపి పద్ధతిలో నిర్వహణకు సంబంధించిన అవకాశాలను పరిశీలించాలన్నారు. ఎపి ఎయిర్ పోర్టుల అభివృద్ధి సంస్థ ఆరు సంవత్సరాలుగా ఆడిట్ చేయకపోవ డాన్ని ప్రశ్నించారు. వచ్చే బడ్జెట్ సమావేశాల నాటికి నివేదికలు తాజా పరచాలని ఆదేశించారు.ఎపి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మినహా ఇతర అధికారులు హాజరు కావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ సమీక్షను నిర్వహించలేదు. ఎపి అటవీ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎస్.ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ వచ్చే మార్చి మాసంతానికి గణాంకాలు పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గిరీషా మాట్లాడుతూ సంస్థ చేపట్టిన అంశాలను వివరించారు. 293 పనులను రూ.14,820 కోట్లతో చేస్తుందని, ఇప్పటి వరకు రూ.3947 కోట్ల విలువ గల పనులు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. ఎపి ఎయిర్ పోర్టుల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ రెండు, మూడు వారాల్లో గణాంకాలు అప్ డేట్ చేస్తామన్నారు. బోర్డు మీటింగ్ సైతం ఈ నెల 27న జరుపనున్నామని తెలిపారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ వచ్చే ఏడాది జూన్ నాటికి ప్రారంభించుటకు, కర్నూలు ఎయిర్ పోర్ట్ కు మరిన్ని ఎక్కువ విమాన రాకపోకలు పెంచుటకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో అదనంగా తొమ్మిది ఎయిర్ పోర్ట్ లు వివిధ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులుతెనాలి శ్రావణ్ కుమార్, గిడ్డి సత్యనారాయణ, కుమార్ రాజా వర్లా, వసంత వెంకట కృష్ణ ప్రసాద్, బుచ్చిరెడ్డి రామగోపాల రెడ్డి, కాంట్రాక్టర్ ఇషాక్ భాషా, గౌతు శిరీష ఐతబతుల ఆనందరావు, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, డిప్యూటీ కలెక్టర్ విజయ లక్ష్మి, కమిటీ సహాయ కార్యదర్శి యు.నాగమునయ్య,

# వెంగళ్ రెడ్డి కాలనీలో పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రఫాని





**చిలకలూరిపేట నవంబర్ 4 లక్ష్యం న్యూస్**

మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణములోని 17వ వార్డు వెంగళ్ రెడ్డి కాలనీ ఫస్ట్ బజార్ నందు, కాలనీ వాళ్ళందరికి వాటర్ సమస్య వలన ఇబ్బంది పడుతున్నందున శాసనసభ్యులు ప్రత్తిపాటి ఆదేశాల మేరకు ఇంటర్ కనెక్షన్ పైపు లైన్లు చేయడం జరుగుతున్నందున ఈ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్.రఫ్ఫాని ఈ వార్డులోని మంచినీటికీ శాశ్వత పరిష్కారం చేసిన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు వెంగళ్ రెడ్డి కాలనీ ప్రజలందరూ ధన్యవాదాలు తెలియజేస్తు హర్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో వార్డు ప్రెసిడెంట్ మచ్చా వెంకటేశ్వర్లు,రాజేష్ ఖన్నా, నాగబాబు,చిన్న,శ్రీనివాసు, పుల్లేశ్వరరావు, ముల్లా కరిముల్లా,నక్క నరసింహ,వార్డు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సమస్యల పరిష్కారానికే పెద్ద పీట

**గుంటూరు నవంబర్ 4 లక్ష్యం ప్రతినిధి**

మహిళలకు ఎటువంటి కష్టనష్టాలు, బాధ, వేధలువచ్చిన ,పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే గళ్ళ



మాధవి ప్రకటించారు. శ్రీనివాసరావు తోటలోని కార్యాలయంలో ప్రతి మంగళవారం నిర్వహించే ,మహిళ సమస్యల పరిష్కార వేదికపై వినతులు స్వీకరించారు. .పశ్చిమ నియోజకవర్గం లోని దాదాపు అన్ని డివిజన్ నుండి సుమారు 60 మంది మహిళలు తమ తమ సమస్యలను అర్జల రూపంలో ఎమ్మెల్యేకుఅందించారు. స్వయంగా ఎమ్మెల్యే మాధవి ,వారి బాధలను ఆలకించి పరిష్కార చర్యలకు భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాధవి మాట్లాడారు. మహిళలకు సంబంధించిన వ్యక్తిగత, కుటుంబ సమస్యలను, బయటకు చెప్పుకోలేని పరిస్థితుల్లో, వారి బాధలను, వారి ఆవేదనను ఆలకించి ,పరిష్కరించేందుకు తన వంతుగా, మహిళా గ్రీవెన్స్ ప్రారంభించినట్లు ప్రకటించారు. ముఖ్యంగా పోలీస్, మున్సిపల్, ప్రభుత్వ కార్యాలయాలనుండి వారికి అందనటువంటి సదుపాయాలు, సంక్షేమ ఫలాలు ,అందేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే పారిశుధ్యం, సక్రమ మంచినీరు, సక్రమ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యాలు వంటి సమస్యలను, వారం రోజుల లోపల పరిష్కరిస్తున్నట్లు ప్రకటించారు .నూటికి 80 శాతం వరకు మహిళా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అయితే కొన్ని పెద్ద పెద్ద పనులు మున్సిపల్ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వలన జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ నేపథ్యంలో అధికారులతో విభాగాల వారీగా, ఆయా సమస్యలపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తానని మాధవి ప్రకటించారు. అలాగే చౌక ధరల దుకాణాల్లో బియ్యం ఇవ్వకుండా ,నగదు ఇస్తున్న డీలర్ల పైన ,మాఫియా పైన ఉక్కు పాదం మోపుతామని మాధవి హెచ్చరించారు.

# సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**గుంటూరు నవంబర్ 4 లక్ష్యం ప్రతినిధి**

బుధవారంఆశా డే సందర్భంగా మంగళ దాస్ నగర్ ,ఇజ్రాయిల్ పేట ,సుద్దపల్లి డొంక , ఆనంద్ పేట తదితర యు పి హెచ్ సెంటర్స్ లో జరిగే ఆషాడేలో సిఐటియు నగర నాయకులు కే శ్రీనివాసరావు పాల్గొన్నారు ,ఈ సందర్భంగా ఆయన స్థానిక సమస్యలపై మెడికల్ ఆఫీసర్ తో మాట్లాడటం జరిగినది. ఆశలకు జీతంపెంచిఆరుసంవత్సరాలయిందని పెరుగుతున్న నిత్యవసర వస్తువు ధరలతో పోల్చితే వస్తున్న జీతాలు సరిపోక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఫోనులు సరిగా పనిచేయడం లేదని, ఆశా వర్కర్స్ మీద అధికారుల వేధింపులు అధికంగా ఉన్నాయని, ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. దానిని వెంటనే సరి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 23 24 తేదీలలో మంగళగిరిలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను ఆశా వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు కాశీం షహీద్ పాల్గొన్నారు.

# విఆర్ఓ కొల్లి జగన్ మోహన్ రావు కు ప్రశంసా పత్రం ప్రదానం.




**యడ్లపాడు నవంబర్ 4 లక్ష్యం న్యూస్**

మండలం లోని తిమ్మాపురం గ్రామ విఆర్ఓ కొల్లి జగన్ మోహన్ రావు అక్టోబర్ నెలలో సంభవించిన మొంథా తుఫాన్ వల్ల సంభవించిన వరద ప్రమాద ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసర సహాయాన్ని అందిస్తూ ఎంతో విశేష సేవలను అందించారు.వరద బాధిత ప్రాంతాల్లో నివాసం ఉన్న ప్రజలకు ఆహారం, నీరు, అవసరమైన వసతులు కల్పించడంలో ఆయన ముందుండి పనిచేశారు.తుఫాన్ ప్రభావిత గ్రామాల్లో పునరావాస కార్యక్రమాలకు పర్యవేక్షణ చేస్తూ, ప్రతి కుటుంబానికి సరైన సహాయం అందేలా చూశారు. అధికారులు, స్థానిక ప్రజానీకం ఆయన సేవలను ప్రశంసించారు.ఈ సేవలకు గుర్తింపుగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా జగన్ మోహన్ రావును ప్రశంసా పత్రంతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ, విఆర్ఓలు గ్రామ స్థాయిలో అత్యుత్తమ సేవలు అందిస్తే ప్రభుత్వం నినాదాన్ని నెరవేర్చగలదని ప్రోత్సహించారు. ప్రమాదాలను ఎదుర్కొనడంలో విఆర్ఓలు ప్రాధాన్యత కలిగి ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు పాల్గొని విఆర్ఓ విశిష్ట సేవలను అభినందించారు. విఆర్ఓ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ, ప్రమాద సమయంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం క్రమశిక్షణతో పనిచేయడం వల్ల గ్రామ ప్రజలకు అవసరమైన సహాయం అందించగలిగామని తెలిపారు.తన సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్, అధికారులకు, ఎమ్మార్వో, మండల రెవెన్యూ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రైన్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించండి




**గుంటూరు నవంబర్ 4 లక్ష్యం ప్రతినిధి**
గుంటూరు నగరంలోని పూడిక తీసిన ప్రాంతాల్లో వెంటనే డ్రైన్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని ఇంజినీరింగ్ అధికారులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. కమిషనర్ బాలాజీ నగర్, కృష్ణబాబు నగర్, లక్ష్మీపురం ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులను, రోడ్ల ఆక్రమణలను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిలిచిపోకుండా పూడికతీసిన మేజర్ డ్రైన్ల ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకుని డ్రైన్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. లక్ష్మీపురం మెయిన్ రోడ్లో డ్రైన్ నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించేలాఅధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో జరుగుతున్న సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులు పరిశీలించి, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎమినిటి కార్యదర్శులు, ఇంజినీరింగ్ అధికారులు పనులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు సమయానికి పూర్తి అయ్యేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
పర్యటనలో డిఈఈ రమేష్, ఎస్ఎస్ ఐజాక్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో తెల్లవారుజామున స్వల్ప భూకంపం!

**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి.నవంబర్ 04:**
ఈరోజు తెల్లవారుజామున 4.24 నిమిషాలకు విశాఖపట్నం నగరాన్ని స్వల్ప భూకంపం వణికించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించడంతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.కొంతమంది నివాస ప్రాంతాల వారు భూకంపం అనిపించడంతో ఇళ్ల బయటకు పరుగులు తీశారు. ముఖ్యంగా మురలీనగర్, గాజువాక, మాధురవాడ, ఎమ్.వి.పి కాలనీ, గోపాలపట్నం ప్రాంతాల్లో తేలికపాటి ప్రకంపనలు నమోదయ్యాయని స్థానికులు తెలిపారు.ప్రాథమిక సమాచారం ప్రకారం, భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.0 గా నమోదై ఉండవచ్చని భూకంపశాఖ అంచనా వేస్తోంది. అధికారిక ధృవీకరణ కోసం నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ పరిశీలన ప్రారంభించింది.భూకంపం తక్కువ తీవ్రతతోనే ఉన్నప్పటికీ, ప్రజల్లో ఒకింత ఆందోళన నెలకొంది. , కొందరు భయంతో ఇళ్ల బయటే రాత్రి గడిపినట్లు సమాచారం.ప్రస్తుతం ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వివరాలు లేవని అధికారులు తెలిపారు. అయినప్పటికీ, జాగ్రత్త చర్యలుగా ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.భయపడవలసిన అవసరం లేదు ‌‌, ఇది స్వల్ప భూకంపం మాత్రమే. అయితే భద్రత కోసం ఎవరైనా అనుమానాస్పద ప్రకంపనలు గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారమివ్వాలి అని తెలిపారు

# ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో

## మెగా జాబ్ మేళా పోస్టర్. ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




**జగ్గయ్యపేట :లక్ష్యం ప్రతినిధి**
ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో జరగబోతున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.10వ తరగతి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ వంటి అర్హతలు కలిగిన అభ్యర్థులు అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. ఈ వేదిక ద్వారా 20కి పైగా ప్రముఖ కంపెనీలు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నాయని చెప్పారు.ఈ జాబ్ మేళా నవంబర్ 21, 2025 (శుక్రవారం) ఉదయం 9 గంటలకు జె.ఆర్.సి. కాలేజీ, జగ్గయ్యపేటలో జరగనుంది.పూర్తి వివరాలు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ అధికారిక ప్రకటనల్లో అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.నిర ుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియో గించుకొని తమ భవిష్యత్తు నిర్మించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధులు కిరణ్ , మోహన్ , కోఆర్డినేటర్ రామ తులసి , లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ తంగేళ్ల వెంకటేశ్వర రాజు , డి.సి. కెనాల్ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 9న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర ఐకానోక్లాస్ట్ పుస్తక సమీక్ష సభ

## మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు



ఈనెల 9వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమగ్ర జీవిత చరిత్ర ఐకానోక్లాస్ట్ పుస్తక సమీక్ష సభ జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం బ్రాడీపేట లోని యూటీఎఫ్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాషువా పూలే పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తుల విల్సన్ ఆధ్వర్యంలో భారత్ బచావో రాష్ట్ర నాయకులు కోలా నవ జ్యోతి అధ్యక్షతన ఐకానోక్లాస్ట్ పుస్తక సమీక్ష సభ ఆహ్వాన పత్రాలను మిగతా ప్రముఖులతో కలిసి కె.ఎస్.లక్ష్మణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమగ్ర జీవిత చరిత్ర ఐకానో క్లాస్ట్ పుస్తకాన్ని యుటిఎఫ్ హాలులో ఉస్మానియా యూనివర్సిటీ రాజనీతి శాస్త్రం విభాగ అధ్యక్షులు ప్రొఫెసర్ కె.శ్రీనివాసులు సమీక్ష చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా మాజీ ఎమ్మెల్సీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలుగు రచనల అనువాదకుడు జూపూడి ప్రభాకర రావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, అంబేద్కరిస్ట్ ఎస్.ప్రకాష్ వీసీకే పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధ, డాక్టర్ మూకిరి సుధ పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్క్సిస్టు మేధావి రమేష్ పట్నాయక్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు పెనుగొండ లక్ష్మీనారాయణ పాపినేని శివశంకర్, కవి బి.విల్సన్ లు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



## - కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ భార్గవరెడ్డి తదితర నాయకులు,కార్యకర్తలు...




సత్తెనపల్లి,నవంబర్ 4(లక్ష్యం న్యూస్): గవర్నమెంట్ మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి...ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ తులసి సాంబశివరావు, నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం జనరల్ సెక్రెటరీ షేక్ మాబు, రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ భవనం రవీంద్రారెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి అచ్యుత శివప్రసాద్, రాష్ట్ర ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి చిలకా జైపాల్, రాష్ట్ర స్టూడెంట్ విభాగం జనరల్ సెక్రెటరీ షేక్ మాబు, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ గంగవరపు అనూష, జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు సయ్యద్ గోర, పల్నాడు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కుక్కుట్ల శ్రీనివాసరావు, జిల్లా సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ ఆరేటి మల్లి, జిల్లా ఐటీ వింగ్ కార్యదర్శి యర్రం మణికంఠ రెడ్డి, నియోజకవర్గ మహిళా విభాగ అధ్యక్షులు కొణతం స్వాతి, నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు వల్లెం నరసింహారావు, నియోజకవర్గ స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు తోడెద్దుల కిరణ్, నియోజకవర్గ బూత్ కమిటీ విభాగం అధ్యక్షులు కాలవపల్లి బ్రహ్మారెడ్డి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తుమ్మల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు సతీష్, గని, సిరిగిరి వెంకట్రావు, బండి మల్లికార్జున్ రెడ్డి, సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జలీల్, వేల్పుల శ్రీదేవి, చేవూరి మధు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెదేపా నేతల కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ..





నందిగామ : నందిగామ పట్టణంలో ఇటీవల మృతి చెందిన 16వ వార్డుకు చెందిన తమ్మిశెట్టి రాజు మరియు 15వ వార్డుకు చెందిన వేముల కాంచన మృతికి సంతాపం తెలియజేస్తూ, కూటమి నేతలు మరియు వారి కుటుంబ సభ్యులతో కలిసి వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పై రచించిన ఐకానిక్ లాస్ట్ బుక్ రివ్యూ ఆవిష్కరణ



**గుంటూరు నవంబర్ 4 లక్ష్యం ప్రతినిధి**
బ్రాడీపేట యుటిఎఫ్ కార్యాలయంలో ఈ నెల 9న ప్రొఫెసర్ ఆనంద్ రచించిన ఐకానిక్ లాస్ట్ బుక్ ఆవిష్కరణ జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావుఅభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ .కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ ప్రకటించారు. యావత్ అభ్యుదయవాదులు. ప్రజాస్వామ్యవాదులు .దళిత బహుజన మేధావులు. హాజరుకావాలని, విజయవంతం చేయాలని కోరారు .ప్రొఫెసర్ శ్రీనివాసులు చేతుల మీదగా ఈ పుస్తక ఆవిష్కరణ సాగుతుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై రూపొందించిన ఐకానిక్ లాస్ట్ బుక్ ను ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా అధ్యయనం చేసి సమసమాజ స్థాపనకు బాటలు వేయాలన్నారు. ముఖ్యంగా బడుగు ,బలహీన దళిత, గిరిజన వర్గాలకు, వారి బాధలకు ఈ పుస్తకం అద్దం పడుతుందన్నారు. 9న యూటీఎఫ్ కార్యాలయంలో జరిగే ఈ పుస్తక ఆవిష్కరణను అందరూ విజయవంతం చేయాలని కె ఎస్ లక్ష్మణరావు, పాపినేని శివశంకర్, పెనుగొండ లక్ష్మీనారాయణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలే పెరియార్ ఫౌండేషన్ అధ్యక్షులు బి వెల్సన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుఆహ్వాన. పత్రికను విడుదల చేశారు

# ఎన్టీఆర్ 1984 ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం ”పుస్తకాన్ని అందజేసిన రాధాకృష్ణ



హైదరాబాద్‌లో రాజకీయ కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ, జయప్రద ఫౌండేషన్ చైర్మన్ ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ మీడియా సంస్థల అధినేత వేమూరి రాధాకృష్ణవారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఎన్టీఆర్ సజీవ చరిత్రలి 1984 ప్రజాస్వామ్యలి పరిరక్షణోద్యమం” పుస్తకాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పలు రాజకీయ మరియు సామాజిక అంశాలపై సౌహార్దపూర్వకంగా చర్చలు జరిపారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గం : తెనాలి మాజీ ఎమ్మెల్యే శివకుమార్




**కొల్లిపర నవంబర్ 04 (లక్ష్యం న్యూస్)**
అందుకే వైద్య విద్య కళాశాలలో ప్రైవేటీకరణ మాజీ ఎమ్మెల్యే శివకుమార్ దావులూరు, తూములూరు లో కోటి సంతకాల సేకరణ దావులూరు, తూములూరు : రాష్ట్రంలో పేదలకు వైద్యం, విద్య ను దూరం చేయడానికి చంద్రబాబు కుట్ర పన్నారని, అందుకే వైద్య కళాశాలలో ప్రైవేటీకరణం చేస్తున్నారని వైఎస్ఆర్సిపి తెనాలి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ధ్వజమెత్తారు. మండల పరిధిలోని దావులూరు, తూములూరు గ్రామాల్లో నిన్న రాత్రి గ్రామ కమిటీల ఏర్పాటు, అనంతరం కూటమి ప్రభుత్వం చేపట్టిన వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నియోజకవర్గంలో తొలిసారిగా దావులూరు, తూములూరు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సంతకాలు చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసి, బడా బాబులకు అప్పగించాలని చూస్తుందన్నారు. దీనికి చెక్ పెట్టేందుకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రతి గ్రామంలో పట్టణాల్లో తలపెట్టారన్నారు. ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం వలన పేదలకు, పేద విద్యార్థులకు, పేద రోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 15 నెలలలో పేద ప్రజలకు వైద్యం భారంగా మారిందని, ఎన్టీఆర్ వైద్య సేవగా పేరు మార్చిన ఆరోగ్యశ్రీని నేటి కూటమి ప్రభుత్వం నీరుగార్చిందన్నారు. వివిధ ఆసుపత్రులకు సుమారు రూ.3 వేల కోట్లు బకాయిలు ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా నేడు ఆరోగ్య సేవలు నిలిచిపోవడం జరిగిందన్నారు. పేద ప్రజలు ఆస్తులు అమ్ముకొని వైద్యం చేయించుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ఓటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణబాయ్, ఎంపీటీసీ లు అవుతు బసవపున్నా రెడ్డి, మర్రిరెడ్డి మాధవి, వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి జొన్నల శివారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కళ్ళ వెంకటప్ప రెడ్డి, బాబూజీ రెడ్డి, అవుతు పోతిరెడ్డి, నగేష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వంగా సుధాకర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఆళ్ళ శివనాగిరెడ్డి పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# బిడ్డల ఎదుగుదల క్రమాన్ని నిరంతరం పర్యవేక్షించాలి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి




**తెనాలి నవంబరు04(లక్ష్యంన్యూస్)**
బిడ్డల ఎదుగుదలను నిరంతరం తల్లిదండ్రులు పర్యవేక్షిస్తూ ఉండాలని తద్వారా బిడ్డలను వ్యాధులనుండి కాపాడుకోవాలని గంగానమ్మపేట అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణిడాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి అన్నారు. స్థానిక గంగానమ్మపేటలోని అర్బన్ హెల్త్ సెంటర్లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆశాడే కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఆశా కార్యకర్తలచే పలు అంశాలపై చర్చించి పలు సూచన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ మాట్లాడుతూ బిడ్డల ఎదుగుదల, నిమోనియా రాకుండజాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, చేతులు శుభ్రం చేసుకోకపోవడం వలన వివిధ రకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని అన్నారు.ముఖ్యంగా ఏదైనా ఆహారం తీసుకోవడానికి ముందు, మలవిసర్జన తరువాత చేతులను పరిశుభ్రపరచుకోవాలని అన్నారు.అపరిశుభ్ర చేతుల వలన నోటి ద్వారా వివిధ రకాల బ్యాక్టీరియా,వైరస్, పరాన్న జీవులు మన శరీరంలోనికి ప్రవేశించి వాంతులు, విరోచనాలు డీసెంట్రీ,డయేరియా, కలరా, టైఫాయిడ్వంటి వ్యాధులు రావడానికి కారణమవుతున్నాయని అన్నారు. ఆశా కార్యకర్తలు ఈ ఆశ యాప్ ను ప్రతినిత్యం చేయాలని సూచించారు. ఆశా కార్యకర్తలు గర్భిణీ నిర్ధారణ కిట్ లను దగ్గర అందుబాటులో ఉంచుకొని అవసరమైన వారికి వినియోగించాలని కోరారు . అనంతరం చేతులు శుభ్ర పరచుకునే విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో లెప్రసీ డిపిఎమ్ఓ జంగంశ్యామ్, ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి,,ఆరోగ్య పర్యవేక్షకులు దాసరి శివ, నాగమల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ షేక్ నవీద్, షేక్ రషీద్, వార్డు హెల్త్ సెక్రెటరీలు ఆరే సౌజన్య, పిల్లి దీనకుమారి, జవ్వాజి లక్ష్మీ తులసి,దేబోరా,ఆశాకార్యకర్తలు ఝాన్సీ , డీఈవో నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# అనుమతి వచ్చిన వెంటనే పెదపాలెం పాఠశాల మరమ్మత్తులు

కొల్లిపర నవంబరు 04 (లక్ష్యంన్యూస్) దుగ్గిరాల మండలం పెదపాలెం జిల్లా పరిషత్ పాఠశాల భవనం మరమ్మతులకు ప్రతిపాదనలు సమర్పించామని, అనుమతులు మంజూరు కాగానే పనులు చేపడతామని జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి. రేణుక తెలిపారు. సోమవారం ఒక దిన పత్రికలో "చక్కబడి అక్కర కొచ్చేనా" శీర్షికన ప్రచురితమైన వార్తపై ఆమె స్పందిస్తూ కొత్త భవనం నిర్మించి వాడుకలోనికి వచ్చినందున పాత పాఠశాల భవనం 8 సంవత్సరాల క్రితం ఖాళీ చేయడం జరిగిందని, ప్రధానోపాధ్యాయ కార్యాలయంతో పాటు కొత్త పాఠశాల భవనంలోకి మార్చడం జరిగిందని చెప్పారు. ఉన్నత పాఠశాలలో మొత్తం విద్యార్థులు 150 మంది ఉన్నారని, కొత్త భవన నిర్మాణం 8 సంవత్సరాల క్రితం జరిగిందని చెప్పారు. పాఠశాల మరమ్మత్తులు చేయించుటకు రాష్ట్ర కార్యాలయానికి ప్రతిపాదనలు పంపమని, అనుమతి వచ్చిన వెంటనే పాఠశాల మరమ్మత్తులు చేయించడం జరుగునని తెలిపారు.

## మా రహదారిని పంచాయతీలో చేర్చి, సిమెంట్ రోడ్డు గా అభివృద్ధి చేయాలి.

# పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందజేసిన కనపర్రు గ్రామస్తులు



**నాదెండ్ల నవంబర్ 4 లక్ష్యం న్యూస్**
మండలం లోని కనపర్రు గ్రామ పంచాయతీలో మా రహదారిని పంచాయతీ పరిధిలోకి చేర్చి, సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి లక్ష్మణరావుకు వినతి పత్రంతో పాటు అంగీకార పత్రాన్ని అందజేశారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో టీడీపీ నేతలు మ(ద్ర)వరపు జయప్రసాద్, పూదోట బాలయ్య , పొదుట అ(ద్ర)య్య, లూర్థురాజు తదితరులు ఈ వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శికి అందజేశారు.

# జిల్లా పరిషత్తు పాఠశాలలో జనం విజ్ఞాన వేదిక సైన్స్ సంబరాలు



**పెదకాకాని, నవంబర్ 4. లక్ష్యం న్యూస్:**
పెదకాకాని జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ సైన్స్ సంబరాల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో గల శ్రీ వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎన్.తిరుపతిరావు అధ్యక్షతన పెదకాకాని మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాలు (టాలెంట్ టెస్ట్ ) ప్రారంభించారు.ముందుగా పాఠశాలల వారీగా ఎంపిక కాబడిన ముగ్గురు విద్యార్థులతో కూడిన 8 పాఠశాలల విద్యార్థుల బృందాలు ఈ పోటీలలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనిగండ్ల ప్రథమ స్థానం పొందింది.అలాగే ప్రైవేటు పాఠశాలల నుండి శ్రీ విశ్వశాంతి హై స్కూల్ మరియు సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్, వెంకటకృష్ణాపురం సంయుక్తంగా ప్రథమ స్థానం పొంది. ఈనెల 23న వివేకా హై స్కూల్ తెనాలిలో జరిగే జిల్లాస్థాయి పరీక్షలకు ఎంపిక కాబడినట్లు తెలిపారు. విజేతలను ఉపాధ్యాయులు అభినందించి బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.రంగారావు జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ డాక్టర్ కుర్రా కృష్ణ,ఎస్.వెంకట్ రెడ్డి,కె.వెంకట్రావు, ఎన్. శివ శైలజ, విశ్వశాంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ వై.వి. కృష్ణారావు, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయులు కట్టా రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన బాధ్యతలు స్వీకరించిన టూ టౌన్ సీఐ ప్రభాకర్ కి అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు



**నరసరావుపేట నవంబర్ 04 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట రెండవ పట్టణం పోలీస్ స్టేషన్ కు బాధ్యతలు స్వీకరించిన సీఐ ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు అనంతరం శాలువాలు తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మీరావాలి, మాజీ కౌన్సిలర్లు చంద్ర,గఫార్,పోక శ్రీను, పట్టణం బీసీ సెల్ అధ్యక్షుడు మడక ప్రసాద్ వాగ్దేవి కాలేజీ డైరెక్టర్ అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు. సిఐ ప్రభాకర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు




**నరసరావుపేట రొంపిచర్ల మండలం నవంబర్ 04 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం, విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలోని పీ.ఎం.శ్రీ. ఏ.పీ.మోడల్ స్కూల్ నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు రామిశెట్టి విష్ణుప్రియ, కొలికొండ ఝాన్సీరాణి నవంబర్ 2వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకి నరసరావుపేటలోని వశిష్ట జూనియర్ కాలేజీ ప్రాంగణంలో, పలనాడు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 35వ సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలలో విజయం సాధించి, కర్నూలులో జరగబోయే 35వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీకి ఎంపికయ్యారు. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బి.రవి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు అవసరమని, మానసిక వికాసంతో పాటు శారీర వికాసం కూడా అవసరమని, చక్కటి శరీరంలోని ఆరోగ్యవంతమైన ఆత్మ ఉంటుందని, కనుక, మంచి ఆరోగ్యం సాధించడానికి క్రీడలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, గెలుపోటములకు అతీతంగా క్రీడా స్ఫూర్తిని పొందటం నేర్పిస్తాయని తెలియజేశారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఎస్ఎంసి చైర్మన్ గ్రామ పెద్దలు క్రీడల్లో చక్కగా తర్ఫీదునిచ్చిన పాఠశాల ప్రిన్సిపాల్ ని,పి.డి. వీరాంజనేయులు ని అభినందించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కష్ట పడే ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యం : మాజీ ఎమ్మెల్యే శివకుమార్








**కొల్లిపర నవంబర్ 04 (లక్ష్యం న్యూస్)**
తూములూరు : ఇకపై పార్టీ కార్యకర్తలకు తప్పకుండా మేలు జరుగుతుందని వైఎస్సార్ సీపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తున శివకుమార్ అన్నారు. పార్టీ గ్రామ, వార్డు కమిటీల నియామకంలో భాగంగా మండల పరిధిలోని తూములూరు, దావులూరు గ్రామాల్లో నిన్న రాత్రి ముఖ్య నేతల సమావేశాన్ని ఏర్పాటు చేసి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శివకుమార్ మాట్లాడుతూ గతంలోలా కాకుండా పార్టీ తప్పకుండా ప్రతి కార్యకర్తను గుర్తించే పనిలో ఉందన్నారు. ప్రతి గ్రామంలో కమిటీల ఏర్పాటు పూర్తయిన తర్వాత ఐడి కార్డులు ఇస్తారని ప్రతి కార్యకర్త వివరాలు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డాష్ బోర్డులో ఉంటాయన్నారు. వైఎస్సార్సీపి గత 5 ఏళ్ల పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి అందించటం జరిగిందన్నారు. తెనాలి నియోజకవర్గంలో వైఎస్సార్సీపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో రూ.2.85 లక్షల కోట్లు సంక్షేమానికి అందించామన్నారు. నియోజకవర్గంలో రూ.1800 కోట్లు సంక్షేమం ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని అన్నారు. మండల, గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలను పటిష్టంగా నియమించి వారి ద్వారా గ్రామాల్లో సంక్షేమం అందించి పార్టీ బలోపేతం చేయటం జరుగుతుందన్నారు. మళ్లీ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ఇప్పుడు ఏర్పాటు చేసిన ఆయా కమిటీలకే పరిపాలనలో నిర్ణయాధికారం ఉంటుందన్నారు. ఆయా గ్రామ పార్టీ సీనియర్ నాయకులు వారి గ్రామాల్లో సమర్థులతో కూడిన కమిటీలను నియమించుకోవాలని సూచించారు. కమిటీలు పూర్తయిన తర్వాత కమిటీ సభ్యులు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణబాయ్, ఎంపీటీసీ లు అవుతు బసవపున్నా రెడ్డి, మర్రిరెడ్డి మాధవి, వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి జొన్నల శివారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కళ్ళ వెంకటప్ప రెడ్డి, బాబూజీ రెడ్డి, అవుతు పోతిరెడ్డి, నగేష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వంగా సుధాకర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఆళ్ళ శివనాగిరెడ్డి పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# రైతులు, వ్యవసాయం గురించి జగన్ మాట్లాడుతుంటే నాగలి నవ్వుతోంది.. నేలతల్లి బోరుమంటోంది : ప్రత్తిపాటి

**-జగన్ రైతుల నమ్మకానికి అనర్హుడు.. రాష్ట్ర అమ్మకానికి, వ్యవసాయ భూముల దోపిడీకి మాత్రమే అర్హుడు : మాజీమంత్రి ప్రత్తిపాటిలి**
**- బురదలో కాలుపెట్టకుండా పొలాల్లో సెట్టింగులు వేయించినప్పుడే వ్యవసాయంపై జగన్ కు చిన్నచూపని అర్థమైంది : ప్రత్తిపాటి.**
**-చంద్రబాబు నాయకత్వ పటిమతో ఏపీకి వస్తున్న పెట్టుబడులు, పరిశ్రమలతో జగన్ లో పైశాచికత్వం అధికమవుతోంది. : ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట నవంబర్ 4 లక్ష్యం న్యూస్**
ఏనాటికీ.. ముమ్మాటికీ రాష్ట్ర రైతాంగం అభిమానం. నమ్మకానికి జగన్ అనర్హుడు.. రాష్ట్ర అమ్మకానికి, వ్యవసాయ భూముల దోపిడీకి మాత్రమే జగన్ అర్హుడు. ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల తాకట్లు, అమ్మకాలే అందుకు నిదర్శనం. రైతుల పేరిట రాజకీయ డ్రామాలు.. ప్రభుత్వంపై విమర్శలు జగన్ పెయిడ్..ఫేక్ పాలిటిక్స్ లో ఒక అధ్యాయం మాత్రమే. నమ్మి గెలిపించిన జనాన్ని మోసగించి, కల్తీమద్యం.. వనరుల దోపిడీతో వేలకోట్లు దోచేసిన జగన్.. తన పార్టీవారిని రైతులు, వ్యవసాయం గురించి జగన్ మాట్లాడుతుంటే నాగలి నవ్వుతోంది.. నేలతల్లి బోరుమంటోంది.బురదలో కాలుపెట్టకుండా పొలాల్లో సెట్టింగులు వేయించినప్పుడే వ్యవసాయంపై జగన్ కు చిన్నచూపని అర్థమైంది. చంద్రబాబు నాయకత్వ పటిమతో ఏపీకి వస్తున్న పెట్టుబడులు, పరిశ్రమలతో జగన్ లో నానాటికీ పైశాచికత్వం పెరుగుతోంది. తుపాను ప్రభావం పూర్తిగా తగ్గి, ప్రభుత్వం ప్రజల్ని ఆదుకున్నాక జగన్ కు రాష్ట్రం గుర్తురావడం దానిలో భాగమే. రైతులు నష్టపోయారని గొంతుచించుకుంటున్న జగన్.. ముందు తన ప్రభుత్వంలో సంభవించిన విపత్తుల నష్టానికి ఎంతమేర రైతులకు సాయం చేశాడో, ఎన్ని కుటుంబాలను ఆదుకున్నాడో సమాధానం చెప్పాలి.

**అధికారంలో ఉన్నప్పుడు రైతుసంక్షేమానికి మంగళం పాడి.... నేడు రాజకీయ విమర్శలా**

అధికారంలో ఉన్నప్పుడు రైతు సంక్షేమానికి మేలు చేసే పోలవరం సహా ప్రధాన ప్రాజెక్టులనిర్వీర్యం.. ఉచితవిద్యుత్.... డ్రిప్ఇరిగేషన్.. మద్ధతుధర.. పంటలబీమా..ఇన్ పుట్ సబ్సిడీలకు మంగళం పాడిన జగన్.. నేడు స్వప్రయోజనాలతో రైతుల పేరుతో రాజకీయ విమర్శలు చేస్తున్నాడు. మొంథా తుపాను నష్టపరిహారం పొందే రైతుల ఉత్పత్తులు ప్రభుత్వం కొనదనేది కేవలం వైసీపీ..సాక్షి మీడియా దుష్ప్రచారమే. రైతాంగాన్ని ఆందోళనకు గురి చేసి, వారిని రెచ్చగొట్టాలన్నదే అవినీతి మీడియా కుట్రపూరిత ఆలోచన. తుపాన్ల నష్టం కంటే పరామర్శల పేరుతో జగనే ఎక్కువ నష్టం చేస్తున్నాడని రైతులు వాపోతున్నారు. ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు పెట్టించలేని నాయకుడు తమకేం మేలు చేస్తాడంటున్నారు. హెక్టారుకు ఎన్ని ఎకరాలో, ఆలుగడ్డేదో %-% ఉల్లిగడ్డేదో, కిలో పొగాకు ధరెంతో తెలియని జగన్ ను నమ్మి మరోసారి మోసపోమంటున్నారు. తన పాలనలో సంభవించిన ప్రకృతి విపత్తులతో జరిగిన పంటనష్టానికి జగన్ ఎంతమేర రైతుల్ని ఆదుకున్నాడో, ఎందరికి ఆర్థికసాయం చేశాడో చెప్పాలంటున్నారు.

**జగన్ నైజానికి భిన్నం.. అన్నదాతల పరామర్శ**

తన నైజానికి భిన్నంగా 'అన్నదాతలకు అండగా' అంటూ జగన్ ప్రదర్శించిన వీధినాటకం రక్తి కట్టక వైసీపీ శ్రేణులు డీలాపడ్డాయి. అవినీతిపరులు, దోపిడీదారులు, క్రిమినల్స్, డెకాయిట్స్ కు అండగా నిలవాలిగానీ, తనకు సూటుకాని వేషాలెందుకంటున్నాయి. తాడేపల్లిలో ప్రారంభమైంది మొదలు మచిలీపట్నం చేరేవరకు రోడ్డుప్రయాణాన్ని కావాలనే జాప్యం చేసినా, ప్రజలు వైసీపీ కార్యక్రమాన్ని పట్టించుకోకపోవడంతో వైసీపీ నేతలు తీవ్రంగా నిరుత్సాహానికి గురయ్యారు. మామిడి, మిర్చి, పొగాకు రైతుల పరామర్శ డ్రామాలు అభాసుపాలైనా అన్న వైఖరి మారదా అని వైసీపీ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. రెడ్ కార్పెట్లు.. పోలీస్ పహారాలు..పరదాలు.. భారీ స్టేజ్ లు, కూలీ అభిమానుల కుప్పిగంతులు లేకుండా రోడ్లపైకి వస్తోంది జగనేనా అని ప్రజలు నివ్వెరపోతున్నారు.

ప్రజా జీవనానికి ఇబ్బందులు కలగకూడదనే సదుద్దేశంతో సూచించిన నిబంధనలను బేఖాతరు చేస్తూ, రాజకీయ నినాదాలు.. బలప్రదర్శనలే లక్ష్యంగా పరామర్శల పేరుతో జగన్ చేస్తున్న పర్యటనలు ప్రజలకు సమస్యలు తెచ్చిపెడుతున్నాయి. జగన్ కావాలనే పోలీస్ నిబంధనలు, ప్రభుత్వ యంత్రాంగం సూచనలు ధిక్కరిస్తున్నాడని ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎం.ఎస్.పి పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు



**నరసరావుపేట నవంబర్ 4 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం తమ కార్యాలయంలో ఒక ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం 2025-26 మార్కెటింగ్ సీజన్ కోసం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) వివరాలతో కూడిన అధికారిక పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతుల సంక్షేమం పట్ల కేంద్రం చూపుతున్న నిబద్ధతను ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నరసరావుపేట మార్కెట్ యార్డు చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, రొంపిచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మొండితోక రాణి, రామారావు, పలువురు స్థానిక రైతు నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ "కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి నిరంతరం కృషి చేస్తోంది. 2025-26 సీజన్‌లో ప్రతి క్వింటాల్‌కు రూ. 8,110 కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా రైతులకు భారీ ఊరట లభిస్తుంది. ఇది గత సీజన్‌తో పోలిస్తే సగటున 12-15% పెంపు, ముఖ్యంగా నైజర్‌సీడ్‌లో రూ. 820, రాగి రూ. 596, పత్తి రూ. 589 వంటి గణనీయమైన పెంపులు ఉన్నాయి. ఈ ఎం.ఎస్.పి ద్వారా రైతుల ఉత్పాదన ఖర్చుపై 50-63% వరకు లాభం ఆశించవచ్చు %-% బజ్రాలో 63%, మొక్కజొన్నలో 59%, తూర్ డాల్‌లో 59% లాభ మార్జిన్ ఉంటుంది" అని ఆయన తెలిపారు. ప్రతి సీజన్‌లోనూ ఖరీఫ్, రబీ పంటలకు %మీరా% ప్రకటించడం వల్ల రైతులు మార్కెట్ ధరల పతనం నుంచి రక్షణ పొందుతారు. ఈసారి నూనె గింజలు, పప్పు ధాన్యాలు, పోషక తృణధాన్యాల సాగును ప్రోత్సహించేలా ధరలు నిర్ణయించారు. నరసరావుపేట నియోజకవర్గంలోని వేలాది మంది రైతులు ఈ ప్రయోజనం పొందనున్నారు. పి ఎం-కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా రూ. 6,000, ఇప్పుడు ఎం ఎస్ పి పెంపుతో కలిపి రైతు కుటుంబాల ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. కేంద్రం ఈ దిశలో చేపట్టిన సంస్కరణలకు రైతుల తరపున కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రైతులకు ఎం ఎస్ పి సంబంధిత పత్రాలు పంపిణీ చేశారు. స్థానికంగా రైతు సమస్యలు పరిష్కరించేందుకు త్వరలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎం ఎస్ పి ప్రకటన ద్వారా దేశవ్యాప్తంగా 14 ఖరీఫ్ పంటలకు మద్దతు ధరలు పెంచడం రైతు సంక్షేమంలో మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.



# జేఎన్‌టీయూ కళాశాల పెండింగ్ పనులకు రూ.50 కోట్లు

**- జిల్లా కలెక్టర్ తో కలిసి జేఎన్టీయూ కళాశాలను పరిశీలించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**








**నరసరావుపేట నవంబర్ 4 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకాని గ్రామంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడ (జేఎన్టీయూకే) యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (యు సి ఈ ఎన్) పర్మనెంట్ క్యాంపస్‌ను మంగళవారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్లా సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్తో కలిసి పెండింగ్ పనులను సమీక్షించారు. కళాశాల నిర్మాణంలో పెండింగ్‌లో ఉన్న హాస్టళ్లు, ఇతర సౌకర్యాల గురించి వివరంగా పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అధికార హయాంలో 2016లో ప్రారంభమైన ఈ కళాశాల ప్రాజెక్ట్‌ను మునుపటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఎమ్మెల్యే ఆరోపిస్తూ, రానున్న 2026-27 విద్యా సంవత్సరానికి అన్ని పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ల సూచనల మేరకు రూ.50 కోట్లు నిధులు విడుదల చేయనున్నలు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో హాస్టళ్ల నిర్మాణం, ల్యాబ్‌ల విస్తరణ, ప్రహరీలు, ఇతర మౌలిక సదుపాయాలు వేగంగా పూర్తి చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు ఉచిత ఇంజినీరింగ్ విద్య అందించడానికి రూపొందించబడింది. 85.94 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వ సహకారంతో కళాశాలను పెండింగ్ పనులు పూర్తి చేసి రానున్న విద్యా సంవత్సరానికి సంపూర్ణ కళాశాలను విద్యార్థులకు అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పసల గుర్రప్పు శెట్టి జూనియర్ కళాశాల గెస్ట్ ఫ్యాకల్టీ....మేర్లపాక శ్రీనివాసులు.

**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట )అక్టోబర్-04**
ఓడీల ( పేరుతో గెస్ట్ ఫ్యాకల్టీ కి అన్యాయం జరుగుతుంది వాపోయిన మేర్లపాక శ్రీనివాసులు తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీ పసల గుర్రప్పు శెట్టి జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న.మేర్లపాక శ్రీనివాసులు. సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మేర్లపాక శ్రీనివాసులు అనే నేను 2016 నుండి 2021 వరకు సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ గా పనిచేసి. మళ్లీ 2021 నుండి 2022 వరకు నాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్



ఫ్యాకల్టీగా పనిచేస్తున్నాను. ప్రస్తుతము 2025 సంవత్సరానికి గాను జూన్ ఆరవ తేదీ నుండి. ఇప్పటివరకు శ్రీ పసల గుర్రప్పు శెట్టి జూనియర్ కళాశాలలో. ఒకేషనల్ కోర్సు లో జనరల్ ఫౌండేషన్ కోర్స్ కి గెస్ట్ ఫ్యాకెల్టుగా విధులు నిర్వహిస్తున్నాను. ప్రస్తుతము ఆ ప్లేస్లో కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ సంబంధించి. ఒక మేడం రెకమండేషన్తో తిరిగి ఓడి ల (%ాణ%) పేరుతో వచ్చుటకు ప్రయత్నాలు చేస్తున్నారు. కనుక ఓడి లను క్యాన్సిల్ చేసి గెస్ట్ ఫ్యాకల్టీ గా అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే గారితో గెస్ట్ ఫ్యాకల్టీ మేర్లపాక శ్రీనివాసులు. మొరపెట్టుకున్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ గారు. తొందరలో సమస్య పరిష్కరిస్తానని తెలియజేశారు.

## నారాయణ కిడ్స్ స్కూల్ లోఆకట్టుకున్న చిన్నారుల సృజనాత్మక ప్రదర్శన



**గుంటూరు నవంబర్ 4 లక్ష్యం ప్రతినిధి:**
అమరావతి రోడ్డు నారాయణ కిడ్స్ స్కూల్లో బుధవారం స్టూడెంట్ లెడ్ కాన్ఫిడెన్స్ కార్యక్రమం అబ్బురు పరిచేలా జరిగింది.. విద్యార్థులు కు నాయకత్వ లక్షణాలు ,నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచన విధానాలు ,యాక్టివేట్, కలివిడితనం వంటి అంశాలతో కూడిన చిత్ర ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని డాక్టర్ సూర్య నారాయణ బండ్లమూడి ప్రారంభించారు. ఆర్ అండ్ డి మరియ, కోఆర్డినేటర్ షమీం ,ప్రిన్సిపల్ రమ ,వైస్ ప్రిన్సిపల్స్ స్వర్ణ, జ్యోతి ప్రారంభించారు .ఈ సందర్భంగా పేరెంట్స్, విద్యార్థుల తో కాన్ఫిడెన్స్ నిర్వహించారు. తల్లిదండ్రులు అడిగిన ప్రతి ప్రశ్నకు విద్యార్థులు సృజనాత్మకంగా చురుగ్గా,నాయకత్వ లక్షణాలతో సంపూర్ణంగా సమాధానమిచ్చారు. ఆహుతులను ఆశ్చర్యపరిచారు. అనంతరం విద్యార్థులతో కలిసి సృజనాత్మక ప్రేరణత్మక,పాఠ్యాంశాల ప్రదర్శనను తిలకించారు. నారాయణ స్కూల్ యాజమాన్యాన్ని, ఆధ్యాపకులను డాక్టర్ సూర్యనారాయణ అభినందించారు .ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడారు. ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, వివిధ పాఠ్యాంశాలలో సంపూర్ణ పరిజ్ఞానం అందించడం అభినందనీయమన్నారు. భావి విద్యార్థుల జీవితాలను ఉజ్వలంగా మరిచే ఎటువంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాలకు స్ఫూర్తిదాయకమ ని,ఆదర్శనీయమని అన్నారు .అనంతరం ఏజీఎం విజయబాబు మాట్లాడారు. పాఠశాలల కు వచ్చే విద్యార్థులకు చిన్న స్థాయిలోనే పాఠ్యాంశాలతో పాటు పాఠ్యయేతరాంశాలను కూడా చేర్చి వారిని సంపూర్ణ విద్యావంతులుగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని, ఆ దిశగా స్టూడెంట్ లెర్న్ కాన్ఫిడెన్స్ జరిగిందని వివరించారు. అనంతరం ఆర్ అండ్ డి మరియ, ప్రిన్సిపల్ రమ మాట్లాడారు .పిల్లలు, తల్లిదండ్రులతో కాన్ఫిడెన్స్ కార్యక్రమం



నిర్వహించి వారి యొక్క ఆదరాభిమానాలను పొందగలిగిన ఘనత తమ అమరావతి బ్రాంచ్ నారాయణకిడ్సస్కూల్ దేనని అన్నారు .భవిష్యత్తులో కూడా ఈటువంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. విద్యార్థుల సంపూర్ణ వికాసము, సర్వతోముఖ అభివృద్ధికి ఈ కార్యక్రమాలు దోహదపడతాయని మరియ, రమ వెల్లడించారు. విద్యార్థుల తల్లిదండ్రులను కార్యక్రమానికి విచ్చేసిన అతిధులను అభినందించారు.

## పెళ్లకూరు పొలాల్లో దొంగలు పడ్డారు

### 53మోటర్లు- స్టార్టర్లు దోచుకు వెళ్లారు.

**లక్ష్యం న్యూస్( పెళ్లకూరు) అక్టోబర్-04**
తిరుపతి జిల్లాపెళ్ళకూరు మండలంలోఅన్నదాతలు వరి నాట్లకు సన్నద్ధమవుతున్నారు. దుక్కిదున్నకాలు ముమ్మరంగా సాగిస్తున్నారు అంతలోని రైతులు ఆదమరిచిన వేళ అదును చూసి మండలంలోని నెలబల్లి, భీమవరం గ్రామ పొలాల్లో దొంగలు పడ్డారు ఆ రెండు గ్రామాలు53 వ్యవసాయ మోటర్లు, స్టార్టర్లు, సర్వీస్ వైర్లను దోచుకు వెళ్లడంతో



రైతులంతా లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. నేడో రేపో, వారి నాట్లు ప్రారంభించాల్సిన సమయంలో నీటి సరఫరా అందించే మోటర్లు దొంగలు పడి దొంగలించకపోవడంతో ఏమి చేయాలో తెలియక సందిగ్ధంలో పడ్డారు. భారీ స్థాయిలో మోటర్లు దొంగతనానికి గురికావడం ఏమిటని చర్చించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని అన్నదాతలు వాపోతున్నారు. వేల రూపాయలు అప్పులు చేసి మోటర్లు కొనుగోలు చేసే పరిస్థితి లేదని, పోలీసు అధికారులు న్యాయం చేసి అపహరణకు గురైన మోటార్లను తిరిగి పొందేందుకు పోలీసు అధికారులు సహకరించాలని కోరుతున్నారు. రైతులంతా పెళ్లకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేస్తున్నారు ఎస్సై నాగరాజు రైతులకు న్యాయం చేస్తామని, దొంగలను త్వరలోనే పట్టుకుంటామని కూడా హామీ ఇచ్చారు.

## పేకాట స్థావరంపై మెరుపు దాడి నిర్వహించిన ఎస్ఐ టి శివరామకృష్ణ

**యడ్లపాడు నవంబర్ 4 లక్ష్యం న్యూస్**
మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ శివారులో కోతముక్క ఆడుతున్నరని వచ్చిన సమాచారం మేరకు పోలీసులు మెరుపు దాడి నిర్వహించరు. ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపిన సమాచారం మేరకు ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులు పట్టుబడగా,వారివద్ద నుండి రూ.15,300/- నగదుస్వాధీనం చేసుకున్నామన్నారు. పోలీసులు బందోబస్తు విధులలో ఉన్నప్పుడు పోలీసులు పట్టుకోలేరు అని, రాత్రి సమయంలో కోతముక్క, కోడి పందేలు లాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందని, ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ ఐ టి శివరామకృష్ణ అన్నారు. ఈ దాడిలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## యువ ప్రతిభతో తెలుగుచిత్ర పరిశ్రమలో నూతన ఉత్తేజం : మాజీమంత్రి ప్రత్తిపాటి

**- హైదరబాద్ లో 'కే - రాంప్' చిత్ర విజయోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై చిత్ర బృందాన్ని అభినందించి సన్మానించిన ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట నవంబర్ 4 లక్ష్యం న్యూస్**
యువనటుడు కిరణ్ అబ్బవరం తన ప్రతిభాపాటవాలతో తెలుగుచిత్ర పరిశ్రమలో నూతనోత్సాహం నింపుతున్నారని, ఎందరో యువ హీరోహీరోయిన్ల రాకతో టాలీవుడ్ లో నూతన ఉత్తేజం కనిపిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. హైదరాబాద్ దసపల్లా హోటల్లో జరిగిన 'కే – రాంప్' చిత్ర విజయోత్సవ వేడుకకు ముఖ్య అతిథి హోదాలో హాజరైన ప్రత్తిపాటి.. చిత్రబృందాన్ని పేరుపేరునా అభినందించి తన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేడుకకు విచ్చేసిన అభిమానులు, సినీ ప్రేమికుల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 'కే – రాంప్' సినిమాలో కథా బలంలేకున్నా దర్శకుడు నానీ తనదైన




శైలిలో మంచి రొమాన్స్ తో కూడిన హాస్యాన్ని పొందుపరిచి యువతకు నచ్చే అంశాలు జోడించి, చిత్ర విజయంలో కీలక పాత్ర పోషించారని ప్రత్తిపాటి కొనియాడారు. నిర్మాతల్లో ఒకరైన దండా రాజేశ్ తమకు బంధువులైతే, మరొక నిర్మాత శివ బొమ్మక్, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ బంధువని ప్రత్తిపాటి చెప్పారు. వారిద్దరూ ఇదే విధంగా భవిష్యత్ లో ప్రేక్షకులు మనసులు రంజింపచేసే చిత్రాలు తీయాలని ఆకాంక్షిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ను ప్రత్తిపాటి ప్రత్యేకంగా అభినందిం చారు. అనంతరం సినిమా విజయంలో కీలక పాత్ర పోషించిన నటీనటులు, సాంకేతిక బృందానికి ప్రత్తిపాటి జ్ఞాపికలు అందించి సత్కరించారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న

### శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట నవంబర్ 4 లక్ష్యం న్యూస్**
పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణ మండపం రోడ్డు నందు శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం లో పాల్గొనవలసినదిగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ నువూసా శ్రీహరి స్వామి, శ్రీ అయ్యప్ప స్వామి భక్త బృందం ప్రత్యేక ఆహ్వానించరు.ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ తో రంగారావు గురుస్వామి శ్రీ అయ్యప్ప స్వామి వారి పంచలోహ విగ్రహనికి అత్యంత ప్రీతి పాత్రమైన పాలాభిషేకం, నెయ్యాభిషేకం, పలు రకాల అభిషేకాలు చేయించారు.కేవీ రంగారావు గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి వారికి పూజా కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ స్వామి వారి యొక్క విశిష్టతను, వైభవాన్ని ఇక్కడి ప్రజలందరికీ తెలియజేయాలని ఉద్దేశంతో అత్యంత వ్యయ ప్రయాసలకు ఓర్చి ఈకార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఎంతోమంది భక్తులు శబరిమలై వెళ్లి అక్కడ స్వామివారికి జరిగే అభిషేకాలు, పూజా కైంకర్యాలను చూడాలని కోరిక ఉంటుంది.ముఖ్యంగా మాతృమూర్తులకు మరికొందరికి ఆ అవకాశం లేక బాధపడుతూ ఉంటారు. వారందరి కోరిక తీరాలనే ఉద్దేశంతో భగవంతుడే మీ ముందుకు వచ్చాడని అన్నారు.శబరిమలై లో ఎలా అయితే పూజలు,అభిషేకాలు జరుగుతాయో అదేవిధంగా ఇక్కడ స్వామి వారికి చేసి చూపించి ఇక్కడ భక్తులకు ఆ అనుభూతి కలిగించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అనినిర్వహకులు శ్రీహరి స్వామి అని అన్నారు.గుత్తికొండ కోటేశ్వరరావు స్వామి, వారి బృందం వారిచే గొప్ప భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ భజన కార్యక్రమంలో స్వామి మాల ధరించిన భక్తులందరూ



పరవశించి నృత్యాలు చేస్తూ కరతాళ ధ్వనులతో స్వామివారిని ఘనంగా కీర్తించారు.ముందుగా వారి ఆహ్వానంపై ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ను శ్రీహరి స్వామి, అయ్యప్ప భక్త బృందం, తియ్యగూర ఈశ్వర్ రెడ్డి, లింగాల విజయ యాదవ్,నరేంద్ర రెడ్డి,కళ్యాణ్ ఎం కె, తదితరులు ఘన స్వాగతం పలికారు.వారి ఆహ్వానాన్ని మన్నించి శ్రీ అయ్యప్ప స్వామి వారి పూజా కార్యక్రమానికి విచ్చేసిన మర్రి రాజశేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన పూసా శ్రీహరి స్వామి, తియ్యగూర ఈశ్వర్ రెడ్డ, లింగాల విజయ యాదవ్ శాసన మండలి సభ్యులు మరి రాజశేఖర్ కు స్వామివారి పట్టు వస్త్రాలను అందజేశారు.

## మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో శ్రీ భార్గవి విద్యార్థులకు ప్రథమ స్థానం .



గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం.

**కర్లపాలెం నవంబర్ 4 లక్ష్యం న్యూస్.**
మండల కేంద్రంలోని ఎంవీరాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ నందు శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మండల స్థాయిలో జరిగిన ఈ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచిన శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థులు శవనం వెంకట స్వాతి, రావి ఉష ,షేక్ ముసిమిల్ లకు జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులు నామ కళాధర్ మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కళాధర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత 35 సంవత్సరాల నుండి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు మండల స్థాయిలో ఎంపికైన శ్రీ భార్గవి హై స్కూల్, విద్యార్థులు నవంబర్ 23న జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని జిల్లా స్థాయి పోటీలకు కర్లపాలెం మండలం నుండి ఎంపికైన శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థులను పాఠశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ పేరాల వెంకట సురేష్, ప్రిన్సిపాల్ లక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వేణు, లక్ష్మీప్రసన్న సత్య శ్రీ,,దివ్య,సునీత పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## మంత్రి నారా లోకేష్ సహకారంతో నేటి సాయంత్రం మంగళగిరి లో అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమం

**-అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి నారా లోకేష్**




**మంగళగిరి నవంబర్ 04 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
రాష్ట్ర ఐటీ,విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో ఈరోజు సాయంత్రం మంగళగిరి శ్రీలక్ష్మి నృసింహ స్వామి ఆలయం వద్ద అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ మధు నంబూద్రి గురుస్వామి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. స్వామి ఆరాధనలో భాగంగా సాయంత్రం 6 గంటలకు డప్పు శ్రీను భజన బృందం ఆకట్టుకునే భజన కార్యక్రమాన్ని ప్రదర్శించనుంది. రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ పడిపూజ లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కావున సందర్భంగా అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవానీ స్వాములు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందవలసిందిగా అయ్యప్ప భక్త బృందం విజ్ఞప్తి చేసింది.

## నేషనల్ సైన్స్ డ్రామా పోటీల్లో గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినిల ప్రతిభ

**-రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులు.**



**విజయపురిసౌత్: నవంబర్ 4 మంగళవారం ( లక్ష్మణ్ న్యూస్ )**
నరసరావుపేట లోని శంకర్ భారతి పురం జెడ్పిహెచ్ఎస్ స్కూల్ లో మంగళవారం నిర్వహించిన నేషనల్ సైన్స్ డ్రామా కాంపిటీషన్స్ పోటీల్లో మాచర్ల మండలంలోని ఎత్తిపోతల గిరిజన ఆశ్రమ పాటశాల విద్యార్థినులు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ పోటీల్లో 8,9 తరగతుల విద్యార్థినులు పాల్గొని మొదటి బహుమతిని పొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను, గైడ్ టీచర్ సుజాత ను డిటీడబ్ల్యూఓ అమర సుబ్బయ్య,పాటశాల హెచ్ ఎం జి.దుర్గా భవాని,ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం శీలం వెంకటేశ్వర్లు,వార్డెన్ నాగ మల్లీశ్వరి,ఉపాధ్యాయులు అభినందించారు.

# ఆర్థిక సహాయం చేసిన అనగాని

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న శివన్న



**చెరుకుపల్లి నవంబర్4( లక్ష్యం న్యూస్):-**
ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొంది కోలుకున్న చెరుకుపల్లి మండలం ఆళ్లవారిపాలెం గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ శిరీష ను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేసిన మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ సోదరులు శ్రీ అనగాని శివప్రసాద్ ఈ కార్యక్రమంలో తాతా ఏడుకొండలు, పూషాడపు కుమారస్వామి, కొలసాని రాము, కేసన రామకృష్ణ, మత్తి శ్రీనివాసరావు మరియుకార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# "రణ ప్రయాణం "



**పెదకాకాని, నవంబర్ 4 లక్ష్యం న్యూస్ :**
అరచేతిలో ప్రాణం. చావు... బత్రుకుల మధ్యరణం... !! అమ్మో... ఈ బస్సు ప్రయాణం ఇంతకన్న కాలినడకే నయం...!! తాతినేని, తులసీ మోహన్ కవి, సామజిక వేత్త.పెదకాకాని

# వర్షం వస్తే భయుం భయుం చెరువును తలపిస్తున్న రామకృష్ణాపురం, క్రిస్టియన్ పేట..

## - వర్షం బురద సమస్య తీరదా అంటున్న రామకృష్ణాపురం ప్రజలు..



**బాపట్ల రూరల్ నవంబర్ 4( లక్ష్యం న్యూస్)**
బాపట్ల పట్టణంలో రెండో వార్డ్ క్రిస్టియన్ పేట మంతా తుఫాన్ కురిసిన వర్షానికి అక్కడికక్కడ నిలిచిపోయిన వర్షపు నీరు.. వర్షపు నీరుని తొలగిస్తామని చెప్పినా అధికార సిబ్బంది.. అక్కడికి తెచ్చి మోటర్లు పనిచేయటం లేదని వెళ్లిపోయిన వైనం. మళ్లీ ఈరోజు కురిసిన వర్షానికి చెరువుల కనిపిస్తున్న భారీ వర్షం నీరు..అధికారులు ని ఎప్పటికైన ఈ సమస్యను పట్టించుకోమని వేడుకుంటున్న ప్రజానీకం..బాపట్ల పట్టణంలోని రెండవ వార్డ్ క్రిస్టియన్ పేట నందు ప్రజలు మమ్మల్ని పట్టించు కొండి మహా ప్రభు అని వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే కొద్ది రోజుల క్రితం వచ్చినటువంటి తుఫాను ప్రభావంతో వర్షపు నీరు నిల్వ ఉండటం ఆ వార్డులోని ప్రజలు చిన్నపిల్లలు ఉన్నారని చీకటి పడే సమయానికి దోమలు ,పురుగులు, పాములు వస్తున్నాయని రెండవ వార్డు ప్రజలు తగు సంబంధిత అధికారులకు తెలియజేసినారు . అయితే అధికారులు వచ్చి ఆ ప్రాంతంలో సందర్శించి మోటార్లు తెచ్చుకుంటాము మరల వస్తాము అని వెళ్లి ఇంతవరకు ఆ ప్రాంతం వైపు కన్నెత్తి చూడని వైనం. మరలా నిన్న ఈరోజు కురిసినటువంటి వర్షానికి నీరు పెరగడంతో రెండో వార్డులను ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కావున సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వార్డు ప్రజలు కోరుకుంటున్నారు

# సత్యసాయి విద్యా విహార్‌లో సందడి చేసిన సైన్స్ ఎగ్జిబిషన్



**మాచర్ల, (లక్ష్యం న్యూస్):**
స్థానిక శ్రీ సత్య సాయి విద్యా విహార్‌లో మంగళవారం రోజున శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఎంఈఓ వేముల నాగయ్య, సత్యసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ అక్కినేని అనిల్, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు,హాజరై, సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు విజ్ఞాన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**చిన్నారుల విజ్ఞాన ప్రదర్శన**
ఎగ్జిబిషన్‌లో భాగంగా చిన్నారి విద్యార్థులు గుడ్ ఫుడ్ – బాడ్ ఫుడ్, గ్యాస్, లిక్విడ్, సాలిడ్ వంటి అంశాలతో పాటు పేపరు, ప్లాస్టిక్, వుడ్, మెటల్ వంటి పదార్థాల గురించి వివరించారు. విద్యార్థులు సొంతంగా పలు నమూనాలను తయారు చేసి, వాటి పనితీరును, ప్రాముఖ్యతను అతిథులకు, తోటి విద్యార్థులకు చక్కగా వివరించారు.ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంఈఓ వేముల నాగయ్య మాట్లాడుతూ, విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతో ఉపయోగకరమని, దీని ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు కేలం ఆదినారాయణ, ఆవుల ఆంజనేయులు, సత్యసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ అక్కినేని అనిల్, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ వై.రమాదేవి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన జిమ్ కు 6 లక్షలు విరాళం



చెక్కును కన్నసాని బాజీ కి అందజేస్తున్న నగర మేయర్

**లక్ష్యం న్యూస్ గుంటూరు**
కొరిటెపాడు వాకింగ్ ట్రాక్ నూతన జిమ్ పరికరాల కొనుగోలు కోసం గుంటూరుకి చెందిన బిల్డర్, ప్రముఖ నిర్మాణ సంస్థ వెంకటేష్ కన్స్ట్రక్షన్స్ అధినేత పులివర్తి శేషగిరిరావు, ప్రధాన్ హాస్పిటల్స్ సంయుక్త విరాళం రూ 6లక్షలు ఇవ్వడం ఎంతో హర్షణీయమని గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. మంగళవారం తన కార్యక్రమంలో దాతల ఇచ్చిన చెక్కును ట్రాక్ అధ్యక్షులు కన్నసాని బాజీకి అందజేశారు. తదుపరి ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతూ, ఎంతో ఉపయుక్తంగా ఉండే కార్యక్రమాలకు సంస్థలు, వ్యక్తులు ముందుకు రావాలన్నారు. కమిషనర్ పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రాక్ అభివృద్ధిలో ప్రశంసనీయమైన పాత్ర పోషించిన శేషగిరిరావును, ట్రాక్ అధ్యక్షులు బాజీని కమిషనర్ ప్రశంసించారు. నగర పాలక సంస్థ ద్వారా కోటి రూపాయలతో ఇప్పటికే ట్రాక్ అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. దాతలు సహకారించి మరిన్ని ట్రాకుల అభివృద్ధికి ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హోమియో వైద్య నిపుణులు కోటపాటి నాగేశ్వరావు, ట్రాక్ సెక్రటరీ బెజవాడ శివరామకృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇమడాబత్తిని కోటేశ్వరరావు, అన్నం గంగాధర్, గల్లా గురుపాదం, రవీంద్ర, సత్యనారాయణ, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మాచర్ల పట్టణంలో క్రీడా స్ఫూర్తి: ఇంటర్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**మాచర్ల రూరల్ (లక్ష్యం న్యూస్):** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో మాచర్ల పట్టణంలో ఇంటర్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్ను ఘనంగా ప్రారంభించారు.పట్టణంలోని సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో జరిగిన ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మాచర్ల ఎంఈఓ అల్లి సురేష్ , సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత హాజరయ్యారు.

**ప్రారంభం: జ్యోతి ప్రజ్వలనతో క్రీడలకు శ్రీకారం**
ఎంఈఓ అల్లి సురేష్ , ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత , కిడ్స్ పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ శాస్త్రి , ప్రైవేట్ స్కూల్ అధ్యక్షులు రమణ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో పట్టణంలోని



12 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.ఎంఈఓ అల్లి సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో, ఆటలకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు ఆటల ద్వారా మంచి క్రమశిక్షణ, స్నేహభావం అలవర్చుకోవాలని ఆకాంక్షించారు.సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత మాట్లాడుతూ... ఆటలు, చదువు రెండూ జీవితంలో ముఖ్య భాగాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ శ్వేత, కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ శాస్త్రి, ప్రైవేట్ స్కూల్ అధ్యక్షులు రమణ, సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం పీఈటీ మత్తె కుమార్, సంతోష్, రత్న ప్రకాష్, వెంకట్ ప్రతాప్, నాగేశ్వరరావు, వీనేష్, శ్రీను, శౌరి రాజు, వర్షిని, మెర్సీ, అనూష, మరియు వివిధ పాఠశాలల పీఈటీలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# రోటరీ ఆధ్వర్యంలో యువజనోత్సవాలు ప్రారంభం

## నియోజకవర్గస్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

**మాచర్ల: (లక్ష్యం న్యూస్)**
యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు, వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యంలో యువజనోత్సవ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక కె.సి.పి. కాంటీన్ ప్రాంగణంలో ఈ ఉత్సవాలను ప్రారంభించారు.

**పోటీలకు విశేష స్పందన:**
యువజనోత్సవాల్లో భాగంగా తొలిరోజు మాచర్ల నియోజకవర్గస్థాయిలోని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. వక్తృత్వ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఎం.బి.ఎస్. కోటేశ్వరరావు, సయ్యద్ రబ్బాని వ్యవహరించారు. వివిధ మండలాల నుంచి విచ్చేసిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**వారం రోజులపాటు ఉత్సవాలు:**
వారం రోజులపాటు జరిగే ఈ యువజనోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కన్వీనర్ ఇక్కుర్తి శంకర్ పాత్రికేయులకు తెలిపారు.

**నిర్వహించే అంశాలు:**
కార్యక్రమంలో భాగంగా రానున్న రోజుల్లో...
చెస్,డ్రాయింగ్,క్విజ్,క్లాసికల్ మరియు వివిధ అంశములపై



డాన్స్ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.
ప్రత్యేకంగా ఆదివారం నాడు సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు విద్యార్థులకు లాంగ్ జంప్, హై జంప్, సైక్లింగ్, రన్నింగ్, షార్ట్ పుట్ వంటి అనేక క్రీడా అంశాలపై పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు.

**పాల్గొన్న రోటరీ సభ్యులు:**
పాత్రికేయులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు తుమ్మల సత్యప్రసాద్, సెక్రెటరీ కోటేశ్వరరావు, న్యూ జనరేషన్ డైరెక్టర్ అన్నపురెడ్డి నాగార్జున రెడ్డి, జిల్లా 3150 డిస్ట్రిక్ట్ డిసీజెస్ అండ్ ప్రివెన్షన్ చైర్మన్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య, షేక్ మస్తాన్ వలి, పఠాన్ నాగూర్ వలి, మాజీ రోటరీ అధ్యక్షులు కొండవీటి కృష్ణకుమారి, సెక్రెటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి, ఇక్కుర్తి కనుక శ్రీ, శివకుమారి, సీనియర్ రోటరీ సభ్యులు చెరుకూరి నరసింహారావు, సూర్యదేవర నరసింహారావు, ఆవుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మకాల షాపులపై రైడింగ్ చేసిన మున్సిపల్ అధికారులు....

**సత్తెనపల్లి,నవంబర్ 4(లక్ష్యం న్యూస్):**
పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి పురపాలక సంఘం వారు పట్టణంలోని పలు షాపులలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ షాప్ లపై రైడింగ్ చేయడం జరిగింది. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనంద్ కుమార్ తెలిపారు. కొంతమంది షాప్ ల యజమానులు షాపుల్లోని వ్యర్థాలను సైతం రోడ్ల పైన బహిరంగంగానే పడవేస్తున్నారని... అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని, జరిమానా కూడా విధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీ ఇన్స్పెక్టర్ విజయ సారథి, సానిటరీ సిబ్బంది, సానిటరీ మేస్త్రీలు పాల్గొన్నారు.





# వెయిట్‌లిఫ్టింగ్‌లో రాణించిన రాకేష్ రణధీర్ యాదవ్



**మాచర్ల ( లక్ష్యం న్యూస్):**
రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, పట్టణానికి, కృష్ణవేణి కళాశాలకు గౌరవాన్ని తెచ్చిన విద్యార్థి రాకేష్ రణధీర్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు.మంగళగిరి నియోజకవర్గం, రేవేంద్రపాడు గ్రామంలో గత నెల 24, 25, 26 తేదీల్లో నిర్వహించిన అండర్-19 రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో 79 కిలోల విభాగంలో రాకేష్ రణధీర్ యాదవ్ తృతీయ స్థానం (మూడవ స్థానం) సాధించారు.

**ఘన సన్మానం**
ఈ విజయాన్ని పురస్కరించుకుని కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామయ్య ఆధ్వర్యంలో మంగళవారం అభినందన సభను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల అర్బన్ సీఐ వెంకటరమణ హాజరై, రాకేష్ రణధీర్‌ను ప్రత్యేకంగా సన్మానించారు.

**ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ మాట్లాడుతూ...**
"తల్లిదండ్రుల కష్టాన్ని ప్రతి విద్యార్థి గుర్తించి, పట్టుదలతో చదువుకోవాలి. మంచి ఉద్యోగాలు సాధించి సమాజంలో గౌరవ స్థానం సంపాదించాలి. రాకేష్ రణధీర్ చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో విజయం సాధించడం ఎంతో అభినందనీయం" అని కొనియాడారు.ఈ అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ సుబ్బారావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని రాకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు

# మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటు, రిజర్వేషన్లు సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి.

## రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు..

**బాపట్ల రూరల్ నవంబర్ 04( లక్ష్యం న్యూస్)**

విజయవాడలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాజీ సైనికులకు సంబంధించిన పలు అంశాలపై మీడియా మిత్రులతో మాట్లాడారు. ముఖ్యంగా మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సుముఖత తెలియ జేస్తూ పది కోట్ల రూపాయల నిధులను కూడా ప్రకటించటం సంతోషదాయకమైనప్పటికీ, సంవత్సరం ఆరునెలలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోవటం బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత చాలా కార్పొరేషన్ లు ఏర్పాటు చేసినప్పటికీ, దశాబ్దాలుగా మాజీ సైనికులు ఎదురు చూస్తున్న మాజీ సైనికుల కార్పొరేషన్ మాత్రం మాటలకే పరిమితం అవ్వటం పట్ల మాజీ సైనికులు మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులు కొంత అసంతృప్తి చెందుతున్నారని తెలియ జేశారు. ఎలాంటి నేర చరిత్ర, ఎలాంటి కేసులు లేని మాజీ సైనికుల నే కార్పొరేషన్ సభ్యులుగా ఎన్నుకోవాలి.పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేయటం మరియు కొన్ని జిల్లాలకు పేర్లు ఖరారు కోసం ప్రభుత్వం ఒక కమిటిని కూడా నియమించడం స్వాగతించవలసిన విషయమే. అయితే, జిల్లాలకు పేర్లు ఖరారులో అనేక యుద్ధాలలోనూ మరియు దేశ రక్షణలోనూ బలిదానాలు చేసిన వీర సైనికుల పేర్లను కూడా జిల్లాలకు పెట్టడానికి పరిగణన లోకి తీసుకోవాలి.


ప్రస్తుత ఆధునిక భారత దేశంలో సైనికులు కానీ మాజీ సైనికులు కానీ అన్ని రంగాలలో ప్రావీణ్యత పొంది ఉంటున్నారు కాబట్టి, అర్హులైన మాజీ సైనికులకు ప్రభుత్వ రంగాలలో అవకాశాలు కల్పించే విదంగా కేవలం రెండు శాతం మాత్రమే ఉన్న రిజర్వేషన్ లను పెంచి గతంలో ఉన్నట్లు పది శాతానికి పెంచాలి.

ప్రస్తుతం రాష్ట్రంలో అమలు కాబడుతున్న హారిజాంటల్ రిజర్వేషన్ పద్ధతి వలన మాజీ సైనికుల కు సరైన న్యాయం జరగట్లేదు కాబట్టి, హారిజాంటల్ రిజర్వేషన్ పద్ధతిని ఎత్తి వేసి సాధారణ పద్ధతిలో మాజీ సైనికుల కు రిజర్వేషన్ లు అమలు చేయాలి. వార్ విడోస్ కు విడోస్ కు కూడా రిజర్వేషన్ లలో ప్రత్యేక మైన అవకాశాలు కల్పించాలి.రాష్ట్రంలో విపత్కర పరిస్థితులు( వరదలు, తుఫాన్ లు లేక అల్లర్లు) సంభవించినప్పుడు పోలీసు వారికి సహకరించటానికి అన్ని రంగాలలోనూ ఉత్తమమైన శిక్షణ పొందిన మాజీ సైనికులను ఉపయోగించుకోవటానికి పోలీసు శాఖ లో మాజీ సైనికులకు ఎక్కువగా అవకాశాలు కల్పించాలి.మాజీ సైనికులు రిటైర్మెంట్ తర్వాత మూడు సంవత్సరాల లోపు మాత్రమే ప్రభుత్వ భూముల కేటాయింపు కు అప్లై చేసుకునే విధానానికి స్వస్తి పలికి, మాజీ సైనికులు ఎప్పటికైనా మాజీ సైనికులు గానే పిలవబడతారు కాబట్టి తన జీవిత కాలంలో ఎప్పుడైనా ప్రభుత్వ భూములకు అప్లై చేసుకునే విదంగా జి ఓ ను సవరించాలి.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు రాజకీయ రంగాన కూడా మాజీ సైనికులకు/మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు రిజర్వేషన్ కల్పించాలి.రాష్ట్రంలో కొన్ని చోట్ల మాజీ సైనికులపై మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యుల పై జరుగుతున్న దురాగతాలను దాడులను అరికట్టే విదంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి. దేశ సేవకులైన మాజీ సైనికుల విషయంలో అవసరం అనుకుంటే ప్రత్యేకమైన జి ఓ ను విడుదల చేయాలి.ఈ రాష్ట్రంలో షుమారు ఒక లక్షా పది వేలకు పై బడి ఉన్న మాజీ



సైనికులు, కుటుంబ సభ్యుల తో కలుపుకుంటే షుమారు ఆరు లక్షల మంది ఉంటారు కాబట్టి, ప్రభుత్వాలు మాజీ సైనికుల సంక్షేమం పట్ల అశ్రద్ధ వహించటం సరైన పద్ధతి కాదని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర నొక్కి వక్కాణించారు.అంతిమంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికులు మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం తో మమేకమై పని చేయుటకు మరియు ఎప్పుడూ అవసరం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయ కార్యక్రమాలలో పాల్గొనుటకు సిద్ధంగా ఉంటామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున అధ్యక్షులు తాండ్ర తో పాటు కమిటీ సభ్యులు తెలియ జేశారు.కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సూరెడ్డి శివకుమార్ (అడ్వకేట్), గౌరవాధ్యక్షులు అన్నే రామారావు, స్టేట్ కమిటీ ట్రెజరర్ కె ఉమామహేశ్వర రావు, గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు,తాడివాక రుక్మదరరావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# మోటార్ వాహనాలకు దివ్యాంగుల నుండి దరఖాస్తులు ఆహ్వానం



**గుంటూరు, నవంబరు 4లక్ష్యం ప్రతినిధి :** దివ్యాంగులకు రెట్రో ఫిట్టేడ్ మోటరైజ్డ్ వాహనాలు (మూడు చక్రల మోటార్ వాహనాలు) మంజూరుకు ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకులు డి దుర్గా భాయి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల స్వతంత్ర చలనశీలత, ఆత్మ నిర్భరత, సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించుటకు అర్హులైన లోకో మోటార్ దివ్యాంగులకు శత శాతం సబ్సీడీతో రెట్రోఫిట్టిడ్ మోటరైజ్డ్ వాహనాల మంజూరు పథకం కింద ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోందన్నారు. ఈ పథకం క్రింద

ఈ నెల 25వ తేదీ నాటికి 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. ఒకటి లేదా రెండు కింద భాగాలు (లోయర్ లింబ్స్) ప్రభావితమై 70% లేదా అంతకంటే ఎక్కువ లోకో మోటార్

వికలాంగత ఉండాలి.వార్షిక కుటుంబ ఆదాయం రూ.3 లక్షలు కంటే ఎక్కువ ఉండకూడదు.అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారై ఉండాలి.

వాహనం నడపడానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.ప్రభుత్వం లేదా ప్రైవేట్ సంస్థల ద్వారా ఇంతకుముందు ఏ మోటరైజ్డ్ వాహనాన్ని పొంది ఉండరాదు లేదా తన పేరుపై వాహనం ఉండకూడదు.

ఈ ప్రయోజనం జీవితంలో ఒక్కసారి మాత్రమే పొందగలరు.సహాయ ఉపకరణములుతో నడవని వారు అర్హులు కారు. గ్రాడ్యుయేషన్ లేదా అంతకంటే పై స్థాయి కోర్సులు రెగ్యులర్ పద్ధతిలో చదువుతున్న విద్యార్థులై ఉండాలిస్వయం ఉపాధి, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు లేదా కనీసం ఒక సంవత్సరం అనుభవం ఉన్న జీతం/వేతనం ఉద్యోగులు (కనీసం 10వ తరగతి విద్యార్హతతో).అర్హులైన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ దివ్యాంగులు %ఢ% వృద్ధుల సహాయ సంస్థ (%ఙూాణూాజూాజ%) అధికారిక వెబ్సైట్ లో%ష్ష్ష.ఖజూఙుంఝఎ.ఖజూ.స్త్రశీఙ.ఱఅ% ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేయాలి.

జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో దరఖాస్తులు పరిశీలిన జరుగుతుంది. ఈ కమిటీకి జాయింట్ కలెక్టర్ అధ్యక్షత వహిస్తారు. వాహనాల మంజూరు బడ్జెట్ లభ్యతపై ఆధారపడి ఉంటుంది.

దరఖాస్తుతో జత చేయవలసిన స్వీయ దృవీకృత పత్రాలు:

1. వికలాంగుల ధృవపత్రం (SADAREM / జిల్లా వైద్య బోర్డు)
2. ఆధార్ కార్డు
3. ఎస్.ఎస్.సి. సర్టిఫికేట్
4. కుల ధృవపత్రం (వర్తిస్తే)
5. తాజా ఆదాయ ధృవపత్రం
6. బోనాఫైడ్ సర్టిఫికేట్ (విద్యార్థుల కోసం) / ఉపాధి ధృవపత్రం (స్వయం ఉపాధి లేదా ఉద్యోగుల కోసం)
7. పాస్పోర్ట్ సైజు ఫోటో
8. ఇంతకు ముందు వాహనం పొందలేదని స్వీయ ప్రకటన

ఆన్లైన్ దరఖాస్తులను నవంబరు 25లోగా సమర్పించాలి. వివరాలకు వెబ్ సైట్ లో చూడవచ్చనిఆమె చెప్పారు

# విజయవాడ ను స్పోర్ట్స్ హబ్ గా మార్చాలి : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

- **డిసెంబర్ నాటికి షటిల్ బాడ్మింటన్ పోటీలకు ఇండోర్ స్టేడియాలు సిద్ధం**
- **నగరంలోని స్టేడియాల ఆధునీకరణ పై వి.ఎం.సి లో సమీక్ష సమావేశం**
- **పాల్గొన్న కమిషనర్ ధ్యానచంద్ర, శాప్ చైర్మన్ ఎ.రవినాయుడు, యం.డి ఎస్ భరణి**
- **ఇందిరాగాంధీ స్టేడియంలో వసతులు పరిశీలించిన ఎంపీ కేశినేని చిన్ని, శాప్ చైర్మన్ ఎ.రవినాయుడు**




విజయవాడ: నగరాన్ని స్పోర్ట్స్ హబ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. అలాగే డిసెంబర్ లో జరగనున్న షటిల్ బాడ్మింటన్ పోటీలకు వీలుగా ఇండోర్ స్టేడియలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, విద్యాధరపురం స్టేడియం, మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించేందుకు వీలుగా ఆధునీకరణ పనులు చేపట్టే కార్యక్రమానికి సంబంధించిన సమీక్షా సమావేశం మంగళవారం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరిగింది. కమిషనర్ ధ్యానచంద్ర, శాప్ చైర్మన్ ఏ. రవి నాయుడు, యం.డి ఎస్ భరణి లతో పాటు ఇతర అధికారులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు.వి.ఎం.సిలో జరిగిన సమీక్షా సమావేశంలో నగరంలోని క్రీడా ప్రాంగణాలను జాతీయ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. స్టేడియాల పునరుద్ధరణకు సంబంధించిన వివిధ అభివృద్ధి ప్రతిపాదనలు, ఆధునిక సదుపాయాల ఏర్పాటు, క్రీడాకారులకు అవసరమైన వసతుల విస్తరణ, స్థానిక క్రీడా కార్యకలాపాల ప్రోత్సాహంపై విస్తృతంగా చర్చించారు.అలాగే నగరవాసులతో పాటు క్రీడాకారులకు మెరుగైన క్రీడా వసతులు అందించడానికి విజయవాడను రాష్ట్రంలోని ప్రముఖ క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ విజయవాడ లోని క్రీడా ప్రాంగణాలన్నీ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉండేటట్టు చర్యలు తీసుకుంటున్నామని, జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు ఇక్కడ జరిగితే విజయవాడ ఆర్థికంగా బలపడుతుందని అన్నారు.ఈ సమావేశంలో , విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ప్రాజెక్ట్ డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జి పి.సత్యకుమారి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీనాధ్, లతో పాటు శాప్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి

**విశాఖ భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని కోరిన మంత్రి నారాయణ**

**రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచిన దుబాయ్ కంపెనీలు**

**దుబాయ్ లో రెండో రోజు మంత్రి నారాయణ పర్యటన**

**అపరెల్ గ్రూప్,ట్రాన్స్ వరల్డ్ గ్రూప్,బుర్జిల్ హెల్త్ కేర్, తబ్రీద్ కంపెనీల చైర్మన్ లతో వరుస భేటీలు**

**దుబాయ్, నవంబర్ 4 :లక్ష్యం ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలను అందిస్తుందని మంత్రి నారాయణ దుబాయ్ పారిశ్రామిక వేత్తలకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు,పాలసీలను పరిశీలించిన తర్వాత పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్రానికి పెట్టుబడులు సాధనే లక్ష్యంగా దుబాయ్ లో పర్యటిస్తున్న మంత్రి నారాయణ...అక్కడి పారిశ్రామిక వేత్తలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపారమైన అవకాశాలను పారిశ్రామిక వేత్తలకు వివరిస్తున్నారు. గత 15 నెలలుగా వచ్చిన పెట్టుబడులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి పెట్టుబడిదారులకు వివరిస్తున్నారు. వ్యాపారాభివృద్ధికి అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా ఏపీ ఉందనే విషయాన్ని వివరించడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.దుబాయ్ పర్యటనలో భాగంగా రెండో రోజు మంత్రి నారాయణ బృందం పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఉదయం అపరెల్ గ్రూప్ చైర్మన్ నీలేష్ వేద్,సీఈవో నీరజ్,సీబీఓ కమల్ కొటక్ తో సమావేశమయ్యారు.ఫ్యాషన్ వేర్,గార్మెంట్స్,ఫుట్ వేర్,కాస్మొటిక్స్ రంగంలో 14 దేశాల్లో 2300 స్టోర్ లను అపరెల్ గ్రూప్ నిర్వహిస్తుంది. స్కెచర్స్,టామీ హిల్ ఫిగర్ వంటి సుమారు 25 బ్రాండ్లతో తన వ్యాపారాన్ని ఈ సంస్థ కొనసాగిస్తుంది..ఏపీలో వ్యాపారాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని,పెట్టుబడులు పెట్టాలని అపరెల్ గ్రూప్ ప్రతినిధులను మంత్రి నారాయణ ఆహ్వానించారు.మధ్యాహ్నం ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ చైర్మన్ రమేష్ రామకృష్ణన్ తో మంత్రి నారాయణ బృందం భేటీ అయింది. షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగంలో దుబాయ్ కేంద్రంగా అనేక దేశాల్లో ఈ సంస్థ వ్యాపారాలు నిర్వహించింది. షిప్ బిల్డింగ్,లాజిస్టిక్స్ రంగంలో పేరొందిన ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ చైర్మన్ కు రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధిపై మంత్రి నారాయణ వివరించారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ రంగం అభివృద్ధికి సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలను వివరించారు. సుదీర్ఘ తీర ప్రాంతం,పోర్టులు,ఎయిర్ పోర్టుల నిర్మాణంతో పాటు షిప్ బిల్డింగ్ ప్రాజెక్ట్ లకు రూపకల్పన చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఏపీని లాజిస్టిక్ హబ్ గా మార్చేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏపీకి వచ్చి ఇక్కడ ఉన్న అపార అవకాశాలను పరిశీలించాలని కోరారు.

ఆ తర్వాత బుర్జిల్ హెల్త్ కేర్ ప్రతినిధులతోనూ మంత్రి సమావేశమయ్యారు.వైద్యారోగ్య రంగంలో ఏపీ ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులను మంత్రి నారాయణ వివరించారు...మధ్యాహ్నం దుబాయ్ డౌన్ టౌన్ లో ఉన్న తబ్రీద కంపెనీ హెడ్ క్వార్టర్స్ ను మంత్రి నారాయణ బృందం సందర్శించింది. తబ్రీద్ కంపెనీ ప్రపంచంలోనే అతిపెద్ద డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ ను అందించే కంపెనీ..ఈ కంపెనీ సిఈవో ఖలీద్, సీడీవో ఫిలిప్, ఇతర ప్రతినిధులతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు.దుబాయ్ లోని బుర్జ్ ఖలీపా,దుబాయ్ మాల్ వంటి వాటికి తబ్రీద్ కంపెనీ డిస్ట్రిక్ట్ కూలింగ్ సేవలను అందిస్తుంది..ఏసీ లకు బదులు అండర్ గ్రౌండ్ పైప్ నెట్ వర్క్ ద్వారా కూలింగ్ వాటర్ ఇన్ ఫ్రా ను ఈ కంపెనీ ఏర్పాటు చేస్తుంది...వేడిని తగ్గించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఈ కంపెనీ ఏర్పాటు చేస్తోంది..ఈ కంపెనీ ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ కూలింగ్ సెంటర్ ను పరిశీలించారు మంత్రి నారాయణ...అమరావతిలోనూ డిస్ట్రిక్ట్ కూలింగ్ సెంటర్ ఏర్పాటు చేసే ప్రతిపాదన గతంలోనే ఉంది...తబ్రీద్ కంపెనీ ప్రతినిధులను ఏపీకి రావాలని అమరావతితో పాటు అవసరమైన ప్రాంతాల్లో డిస్ట్రిక్ట్ కూలింగ్ సెంటర్ లు ఏర్పాటు చేయాలని కోరారు మంత్రి.పారిశ్రామిక వేత్తలతో సమావేశాల్లో విశాఖ భాగస్వామ్య సదస్సు గురించి ప్రత్యేకంగా వివరించారు మంత్రి నారాయణ.

# జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ

## మాచర్లలో సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో కార్యక్రమం



**మాచర్ల ( లక్ష్యం న్యూస్):**

ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాచర్ల పట్టణంలో మంగళవారం జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మాచర్ల అర్బన్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ విద్యార్థులతో కలిసి స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. దేశభక్తి నినాదాలతో ఉత్సాహంఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీసులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో కూడిన నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరిపారు.ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ మాట్లాడుతూ... "నా దేశం యొక్క ఐక్యత, సమగ్రత మరియు భద్రతను కాపాడడానికి నాకు నేనుగా అంకితమవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఇదే సందేశాన్ని నా తోటి దేశస్థులతో పంచుకుని, వ్యాప్తి చేయడానికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అనంతకృష్ణ, ఇతర పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని జాతీయ ఐక్యతకు తమ అంకితభావాన్ని వ్యక్తం చేశారు.

# ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన ముఖ్యం

## మాచర్లలో అసిస్ట్ - ఐటీసీ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం




**మాచర్ల ( లక్ష్యం న్యూస్):**

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంచుకోవాలని అసిస్ట్ – ఐటీసీ కోఆర్డినేటర్లు సూచించారు. ఈ మేరకు మాచర్ల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎస్హెచ్జీ వీవోఏలు, సీఆర్పీలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఐటీసీకోఆర్డినేటర్ సీహెచ్ శ్రీనివాసరావు పీపీటీ ద్వారా వ్యర్థాల నిర్వహణ పద్ధతులను వివరించారు. గ్రామాల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తప్పనిసరిగా తడి, పొడి చెత్తలుగా వేరు చేసి, హరిత రాయబారులకు అందించాలని కోరారు. తడి చెత్తను ఎరువుగా మార్చి, పొడి చెత్తను పునః వినియోగం (రీ యూస్), పునః చక్రీయం (రీసైకిల్) ద్వారా వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించడానికి కృషి చేయాలని సూచించారు.

**మురుగునీటి నిర్వహణ తప్పనిసరి**

ఘన వ్యర్థాలతో పాటు ద్రవ వ్యర్థాలను కూడా సోప్ కిట్లు, కమ్యూనిటీ కిట్ల ద్వారా సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. మురుగునీరు రోడ్లపైకి రాకుండా, కాల్వలలోనే అడ్డంకులు లేకుండా ప్రవహించేలా చూడాలని తెలిపారు అసిస్ట్ ట్రైనర్ సీహెచ్ బోలయ్య మాట్లాడుతూ... తడి, పొడి చెత్త వేరు చేసి సేకరించడం ద్వారా గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చవచ్చన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్వచ్ఛ రథాలను వినియోగించుకుని, బహిరంగ ప్రదేశాలలో చెత్త పడేయకుండా పారిశుద్ధ్యాన్ని కాపాడాలని తెలియజేశారు.ఈ సందర్భంగా వ్యర్థాల నిర్వహణ, హరిత రాయబారులు పాటించాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన ఐఈసీ మెటీరియల్ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్రోసూరు ఎంపీడీవో ఆర్ ఫాయికుమార్ నాయక్, ఈవోపీఆర్డీ వి కోటేశ్వరరావు, ఏపీవో టి శ్రీనివాసరావు, ఏవో జేవీఏపీ శర్మ, అసిస్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ట్రైనర్ బోలయ్య, సీఓ అనిల్ కుమార్తో పాటు అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు కలెక్టర్ అభినందన...

## తహసీల్దార్, వీఆర్వో సేవలకు గుర్తింపు

## - మెంథా తుఫాన్: క్షేత్రస్థాయిలో అసమాన కృషి




**మాచర్ల ( లక్ష్యం న్యూస్)**

మెంథా తుఫాన్ సమయంలో అసమాన కృషి చేసి, ప్రాణ నష్టాన్ని నివారించడంలో కీలక పాత్ర పోషించిన వెల్దుర్తి మండలం తహసీల్దార్ కె. రాజశేఖర్ నాయక్, శిరిగిరిపాడు వీఆర్వో ఎస్. కొండలరావులను పల్నాడు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. వారిద్దరిని సన్మానించి, శాలువాలు కప్పి గౌరవించారు.

**కుంకుడుచెట్టు తండాలో ప్రాణ రక్షణ:**

తుఫాను ఉధృతి తీవ్రంగా ఉన్నప్పుడు, వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు శివారులోని కుంకుడుచెట్టు తండా వరద ముంపునకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. తహసీల్దార్ రాజశేఖర్ నాయక్, వీఆర్వో కొండలరావు సకాలంలో స్పందించి, ఎటువంటి జాప్యం లేకుండా రంగంలోకి దిగారు. వానలు, వరదలను సైతం లెక్కచేయకుండా, తండాలోని ప్రజలను అత్యంత వేగంగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతరం, పునరావాస కేంద్రాలలో వారికి అవసరమైన ఆహారం, వైద్యం, ఇతర అన్ని సదుపాయాలు కల్పించడంలో వ్యక్తిగత శ్రద్ధ చూపారు. వారి అప్రమత్తత, సేవా నిబద్ధత వల్లే ప్రాణ నష్టం నివారించగలిగామని కలెక్టర్ కృత్తిక శుక్లా తెలిపారు.

**ప్రశంసల వర్షం:**

కలెక్టర్ కృత్తిక శుక్లా మాట్లాడుతూ, "ఆపద సమయంలో రాజశేఖర్ నాయక్, కొండలరావు చూపిన సమన్వయం, ధైర్యం ఎంతో విలువైనవి. వారి కర్తవ్యనిష్ఠ ప్రభుత్వ యంత్రాంగం పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది," అని కొనియాడారు. వారి సేవలు వ్యవస్థకు గౌరవం తీసుకువచ్చాయని తెలిపారు.

**కార్యాలయంలోనూ సన్మానం:**

కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం అందుకున్న తహసీల్దార్ రాజశేఖర్ నాయక్, వీఆర్వో కొండలరావులను వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయంలోని సిబ్బంది ఘనంగా సత్కరించారు. సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో కార్యాలయం సిబ్బంది ఇరువురు అధికసిబ్బంది ఇరువురు అధికారులకు అభినందనలు తెలిపి, శాలువాలతో సన్మానించారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO